ప్రజాశక్తి

బుధవారం 30 అక్టోబర్ 2024 | 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

సర్దుపోటు!

- విద్యుత్ ఛార్జీల బాదుడుకు రంగం సిద్ధం
- జిల్లాలో 18 లక్షల మంది వినియోగదారులకు షాక్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో 18 లక్షల మంది వినియోగదారులపై మరో సారి విద్యుత్ ఛార్జీల భారం పడనుంది. దీపావళి కానుకగా దీపావళి కానుకగా ఒకవైపు ఉచిత గ్యాస్ పథకం ప్రారంభిస్తున్న ప్రభుత్వం వెంటనే విద్యుత్ ఛార్జీల పెంపునకు పూనుకోవడంతో ప్రజల్లో పెదవి విరుపులు ప్రారంభమయ్యాయి. ఉచిత గ్యాస్ నుంచి ఏడాదికి ఒక్కో ఇంటి నుంచి రూ.2500 లబ్ధి చేకూరుస్తుండగా విద్యుత్ చార్జీల సర్దుబాటు రూపంలో ఒక్కో ఇంటికి రూ.5 వేల వరకు భారం పడనుంది. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తే లేదని చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో చెప్పిన మాటలను వమ్ము చేస్తూ ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థలకు సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై అదనపు భారం మోపేందుకు రంగం సిద్ధం అయింది. గత ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలన్ని కొనసాగిస్తామని అదనంగా సూపర్ సిక్స్, మరో మేనిఫెస్టో కూడా అమలు చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఆచరణలో అరకొర సంక్షేమం అమలు చేస్తున్నారని ఇప్పటికే విమర్శలు పెరుగుతున్నాయి.

వైసిపి హయంలో ట్రూ అప్ ఛార్జీలతో పాటు అదనపు సర్దుబాటు ఛార్జీల వసూలును 'బాదుడే బాదుడు' అంటూ ఊరూవాడ అప్పటి ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం చేసిన కూటమి నాయకులు ఇప్పుడు మళ్లీ వైసిపి బాటలోనే పయనిస్తున్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలకు నష్టాలు వస్తే ప్రభుత్వం భరించడం గత ప్రభుత్వాలు అనవాయితీగా తీసుకువచ్చాయి. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ఇందుకు భిన్నంగా నష్టాలను ప్రజలపై వేర్వేరు రూపాల్లో చెల్లించిన బిల్లులకే మళ్లీ వసూలుకు శ్రీకారం చుట్టింది. దాదాపు నాలుగేళ్ల పాటు ఇలా వసూలు చేసింది. ఇప్పుడు టిడిపి కూడా అదే బాటలో పయనిస్తోంది. 2014 నుంచి 2019 మధ్య టిడిపి ప్రభుత్వ నిర్వాకం వల్లే తాము అదనపు భారం వేయాల్సి వస్తుందని అప్పటి సిఎం జగన్ చెప్పేవారు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం వైసిపి ప్రభుత్వ నిర్వాకం వల్లే ఛార్జీల సర్దుబాటు (పోటు)ను అమలు చేయాల్సి వస్తుందని చెబుతోంది. రెండు ప్రభుత్వాలు ప్రజలపై అదనపు భారం మోపేందుకు ప్రాధాన్యమిచ్చాయి.

గతంలో బిల్లులు చెల్లించిన వినియోగానికి మళ్లీ బిల్లులు వసూలు చేయడం గత ఐదేళ్లుగా పరిపాటిగా మారింది. ఒక్కో వినియోగదారుడిపై సగటున నెలకు 300 నుంచి రూ.500 వరకు భారం పడనుంది. మరోసారి అదనపు సర్ధబాటు పేరుతో భారం కొనసాగింపును ప్రజలు తప్పుపడుతున్నారు. వచ్చే నెలలో వచ్చే విద్యుత్ బిల్లులకు ఇప్పటి వరకు కొనసాగుతున్న ట్రూఅప్, అదనపు ఛార్జీలతో పాటు కొత్తగా సర్దుబాటు ఛార్జీల వసూలు కూడా ఉండనుంది. జిల్లా వ్యాప్తంగా ఈమేరకు అధికారులు మీటర్ రీడింగ్ సాఫ్ట్‌వేర్‌లో ఈ మేరకు మార్పులు చేస్తున్నారు. రెండో తేదీ నుంచి నమోదు కానున్న మీటర్ రీడింగ్‌లో కొత్త భారం కూడా జతకానుంది.

మాట్లాడుతున్న పాశం రామారావు

బైండోవర్ కేసులతో వేధింపులు

- ఆపకుంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం
- ప్రభుత్వం జోక్యం చేసుకుని కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : సిపిఎం

వార్త మెయిన్‌లో

క్యూబాపై ఆంక్షలు ఎత్తివేయాలి

ప్రజాశక్తి-గుంటూరు : క్యూబాపై ఆంక్షలు ఎత్తివేయాలని, అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సిఐటియు ఆలిండియా కమిటీ పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం పాతగుంటూరు సిఐటియు జిల్లా కార్యాలయం వద్ద మంగళవారం నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ అభివృద్ధిని నిరంతరం అడ్డుకుంటూ అమెరికా పెట్టిన ఆంక్షలు అధిగమిస్తూ క్యూబా సాగిస్తున్న పురోగతి ప్రపంచానికే ఆదర్శమన్నారు. సామ్రాజ్యవాదులు ఎన్ని కుట్రలు పన్నినా వైద్యరంగంలో ప్రపంచంలోనే నంబర్ వన్ స్థాయికి ఎదిగిందన్నారు. వైద్య సేవలు కేవలం క్యూబాకే పరిమితం కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఏ విపత్తులు వచ్చినా సహాయం చేయటానికి సిద్ధంగా ఉంటుందన్నారు. కరోనా సమయంలోనూ, ఇతర అనేక సందర్భాల్లో క్యూబా అందించిన సేవలే అందుకు నిదర్శనమని చెప్పారు. ఇప్పటికైనా క్యూబాపై అమెరికా పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలని, ప్రపంచ శాంతికి సహకరించే క్యూబాపై దుష్ప్రచారం మానాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, నాయకులు నాగబ్రహ్మాచారి, డి.వెంకటేశ్వరరావు ఎన్.భావన్నారాయణ, నాగరాజు, కృష్ణ, రాము పాల్గొన్నారు.

గుంటూరు జిల్లాలో 17,95,789 మంది ఓటర్లు

2లో

పల్నాడు డిఇఒ చంద్రకళకు మొక్కను అందిస్తున్న ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు యుటిఎఫ్ నాయకులు

అక్షరాస్యత పెంచడానికి కృషి చేయండి

పల్నాడు డిఇఒను కలిసిన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యా విధానం సమర్థవంతంగా ఉంటేనే ఆ ప్రాంతం అన్ని విధాలా అభివృద్ధి చేందేందుకు అవకాశం ఉంటుందని, విద్య పరంగా వెనుకబడిన పల్నాడు జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచేందుకు కృషి చేయాలని పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళను ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు కోరారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆమెను జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఎమ్మెల్సీ, యుటిఎఫ్ నాయకులు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ పల్నాడులో బడి బయట పిల్లలను గుర్తించడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించాలన్నారు. పల్నాడు జిల్లా వెనుకబడినా ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య ఆశాజనకంగా ఉందని, ఆ సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించి బోధనా ప్రమాణాలు పెంచాలని, ఇప్పటికే పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. డిఇఒ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులకు సహకారం, ఉపాధ్యాయుల కృషితో జిల్లాలో అక్షరాస్యత శాతంతో పాటు ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్, ప్రధాన

2లో

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు.. వెనక ముసుగులో పట్టుబడిన నిందితులు

పసికందును విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - మంగళగిరి



హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్లో పని చేస్తూ బాలింతలకు మాయ మాటలు చెప్పి పసికందుల అపహరించి విక్రయిస్తున్న ఓ జంటను మంగళగిరి పట్టణ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ మేరకు వివరాలను పట్టణ సిఐ డి.వినోద్ కుమార్ వెల్లడించారు. విజయవాడ వాగు సెంటర్ జోడుబొమ్మల సెంటర్‌కు చెందిన బొమ్మిడి ఉమాదేవి త్రినాథ్ దంపతులను ఓ పసికందును విక్రయిస్తున్నట్లు సమాచారం రాగా ఎస్పీ ఆదేశాలో

2లో

ఆస్తి కోసం తండ్రి హత్య

2లో

చికిత్స కంటే జాగ్రత్త మేలు

- ఆధునిక జీవన విధానంతోనే పక్షవాతం
- అవగాహన సదస్సులో ప్రముఖ న్యూరాలజిస్టులు

ప్రజాశక్తి-గుంటూరు

పక్షవాతం వచ్చిన తర్వాత కదలేని స్థితిలో జీవిస్తూ, చికిత్స తీసుకునే కంటే రాకుండా జాగ్రత్తలు తీసుకోవటం మేలని ప్రముఖ న్యూరాలజిస్టులు అన్నారు. ప్రతి ఒక్కరూ పక్షవాతంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రపంచ పక్షవాత దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యూరో సైంటిస్ట్స్ అసోసియేషన్ గుంటూరు సహకారంతో ప్రజారోగ్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం రాత్రి స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో పక్షవాతంపై అవగాహన సభ నిర్వహించారు. ప్రజారోగ్య వేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎ.సత్యనారాయణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో న్యూరో సైంటిస్ట్ అసోసియేషన్ గుంటూరు అధ్యక్షులు డాక్టర్ వి.రమాతారక్‌నాథ్ మాట్లాడుతూ పక్షవాతం రావటానికి అనేక కారణాలున్నా షుగర్, బిపి ముఖ్య కారణాలని తెలిపారు. షుగర్‌ను నియంత్రణలో ఉంచుకుంటూ, ప్రతిరోజూ వ్యాయామం చేయాలని, కుటుంబ సభ్యులు, మిత్రుల్ని కలుస్తూ సంతోషంగా ఉండాలని సూచించారు. ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలక్ట్

2లో

మాట్లాడుతున్న డాక్టర్ రమాతారక్‌నాథ్

సదస్సుకు హాజరైన ప్రజలు

చికిత్స కంటే జాగ్రత్త మేలు

(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్ పి.విజయ మాట్లాడుతూ వందలో 25 శాతం మంది పక్షవాతం బారిన పడుతున్నారని, అవగాహన లేమే ఇందుకు కారణమని చెప్పారు. చిన్న వయస్సు నుండే మంచి జీవన విధానం అలవర్చుకోవాలన్నారు. పక్షవాతం వచ్చిన వారిలో వందలో 30 మంది చనిపోతున్నారని, 30 మంది మంచానికి పరిమితం అవుతున్నారని తెలిపారు. డాక్టర్ కుమారవేల్ మాట్లాడుతూ పక్షవాతం వచ్చిన వారికి సత్వరమే 4.30 గంటల్లోగా స్ట్రోక్ యూనిట్ ఉన్న ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలన్నారు. జిజిహెచ్ న్యూరాలజీ విభాగ అధిపతి డాక్టర్ యు.అరుణ కుమారి మాట్లాడుతూ పక్షవాతానికి ఇప్పుడు అత్యాధునిక చికిత్సా విధానాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. పక్షవాతంవచ్చినప్పుడు ఫిజియోథెరపి కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పక్షవాతం బారిన పడిన రోజు నుండి క్రమం తప్పకుండా ఫిజియోథెరపి చేయాలన్నారు. ఈ విషయంలో కుటుంబ సభ్యుల పాత్ర కీలకమన్నారు. జిజిహెచ్‌లో నిపుణులైన వైద్యులు, అత్యాధునిక వైద్య పరికరాలు, ప్రత్యేకంగా స్ట్రోక్ యూనిట్ ఉందని, 24 గంటలూ వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. న్యూరో సైంటిస్ట్ అసోసియేషన్ నుండి డాక్టర్ సిహెచ్.శివరామకృష్ణ మాట్లాడుతూ గత ఐదు, పదేళ్ళుగా పక్షవాతం బారిన పడే వారి సంఖ్య పెరిగిందని, యంత్రాల వినియోగం పెరగటం, శారీరక శ్రమ లేకపోవటం, ఎక్కువసేపు కూర్చోవటం, జంక్‌ఫుడ్ వంటి ఆధునిక జీవన విధానమే కారణమని చెప్పారు. ముఖ్యంగా యువత సెల్‌ఫోన్లకు బానిసలై వ్యాయామం లేకుండా చిన్ని వయస్సులోనే పక్షవాతం బారిన పడుతున్నారన్నారు. న్యూరాలజిస్టులు డాక్టర్ నర్మద, డాక్టర్ నవీన్, డాక్టర్ నట్రాజ్, డాక్టర్ పి.బాలకృష్ణ, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, డాక్టర్ గంటా శ్రీనివాసరావు పక్షవాతం చికిత్సకు సంబంధించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రాథమికంగా రక్తనాళం చిట్లటం వల్ల వచ్చిందా, రక్తం గడ్డటం వల్ల పక్షవాతం పక్షవాతం వచ్చిందో తెలుసుకోవటం ముఖ్యమన్నారు. ఈ విషయం సిటీ స్కాన్ ద్వారానే తెలుస్తుందని, రిపోర్ట్ ఆధారంగా అందుకు అనుగుణమై చికిత్స ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. సందర్భంగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు వైద్యుల్ని అభినందించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య వేదిక కార్యదర్శి జి.శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ మురళి, రాష్ట్ర నాయకులు ఎల్.ఎస్.భారవి, ఎపిఎంఎస్ఆర్‌యు రాష్ట్ర నాయకులు అబ్దుల్ సలీం పాల్గొన్నారు.

అక్షరాస్యత పెంచడానికి కృషి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

కార్యదర్శి జి.విజయ సారథి, సహాధ్యక్షులు ఎం.మోహనరావు, నాయకులు తిరుపతి స్వామి, జమాల్, ఎ.భాగేశ్వరిదేవి, ఉషా సౌరిరాణి పాల్గొన్నారు.

విజయసారథికి సత్కారం

ఉపాధ్యాయునిగా గురువారం ఉద్యోగ విరమణ చేయనున్న యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ సారథిని డిఇఒ చంద్రకళ, ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణ్‌రావులు సత్కరించారు. యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ 36 ఏళ్ల ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పని చేసి ఎందరికో విద్యాబుద్ధులు నేర్పారని చెప్పారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాటుపడ్డారన్నారు.

విజయసారథిని సత్కరిస్తున్న డిఇఒ, ఎమ్మెల్సీ

జిల్లాలో 17,95,789 మంది ఓటర్లు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్-2025కి సంబంధించి మంగళవారం ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 17,95,789 మంది ఓటర్లు ఉన్నారని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరి రివిజన్-2025, ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల నియోజకవర్గ పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల నమోదుపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ 2025 డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో పురుషులు 8,66,710 మంది, స్త్రీలు 9,27,157 మంది, థర్డ్ జెండర్ 158 మంది, సర్వీస్ ఓటర్లు 1,764 మంది మొత్తం జిల్లాలో 17,95,789 మంది ఓటర్లు ఉన్నారన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాపై నవంబరు 28 వరకు అభ్యంతరాలు, ఓటరు దరఖాస్తులను స్వీకరిస్తామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో నవంబరు 9, 10, 23, 24 తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్స్ నిర్వహిస్తామని చెప్పారు. 2025 జనవరి 6న తుది ఓటర్ల జాబితా ప్రదర్శిస్తామన్నారు. పట్టభద్ర ఓటర్ల నమోదుకు సంబంధించి గుంటూరు జిల్లాలో ఇప్పటి వరకు ఫారం 18లు 1,24,504 అందాయని, నవంబరు 6వ తేది వరకు దరఖాస్తులను స్వీకరింస్తామని అన్నారు. అర్హులంతా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అన్లైన్‌లో నమోదు చేసే సమయంలో నిర్దేశించిన విధంగా పూర్తి చిరునామ, ఫోన్ నంబర్లు సక్రమంగా దరఖాస్తుదారులు నమోదు చేయాలని, దీనివల్ల పరిశీలన ప్రక్రియ సులువుగా ఉంటుందని చెప్పారు. సమావేశంలో డిఆర్ఒ పి.రోజా, పలువురు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఆస్తి కోసం తండ్రి హత్య

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఆస్తి కోసం తండ్రితో గొడవ పడిన కుమారుడు మద్యం మత్తులో దాడి చేయడంతో తండ్రి మృతి చెందిన ఘటన మండలంలోని చినకొండ్రుపాడులో మంగళవారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తోక వెంకట రామయ్య (62) స్థానిక పంచాయతీలో ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తుంటాడు. ఇతనికి ఒక కుమార్తె, ఒక కుమారుడు కాగా వారిద్దరికీ పెళ్లిళ్లయ్యాయి. కుమారుడైన వెంకటకృష్ణ గతంలోనే ఆస్తి విషయమై తండ్రితో గొండవపడి భార్య పుట్టిల్లయిన ఊరైన పొన్నూరు మండలం వల్లబరావుపాలెంలో ఉంటున్నాడు. అప్పుడప్పుడూ చినకొండ్రుపాడుకు వచ్చి తండ్రితో గొడవ పెట్టుకుంటూ ఉండేవాడు. తన భార్యతో తండ్రిపై కలెక్టర్, ఎస్పీ గ్రీవెన్సుల్లోనూ ఫిర్యాదులు చేయించేవాడు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో మద్యం తాగి చినకొండ్రుపాడులోని తండ్రి ఇంటికి వచ్చాడు. అతను లేకపోవడంతో కిటికీలు పగలగొట్టి లోపలికి వెళ్లాడు. అక్కడేమీ దొరక్కపోవడంతో బయటకు వచ్చాడు. కొద్దిసేపటికి వెంకట రామయ్య పంచాయతీలో విధులు చూసుకుని ఇంటికి రావడంతో వెంకటకృష్ణ గొడవ పెట్టుకుని మంచం కోడుతో వెంకరామయ్య తలపై బలంగా కొట్టాడు. రక్తమోడుతూ పడిపోయిన వెంకటరామయ్యను స్థానికులు దగ్గరలోని కాటూరి హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే అతను మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మరోవైపు వెంకటకృష్ణ పరారవకుండా స్థానికులు అడ్డుకున్నారు. సమాచారం తెలిసిన సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ నాగేంద్ర ఘటనా స్థలిని పరిశీలించి నిందితుణ్ణి అదుపులోకి తీసుకున్నారు.

హత్యకు గురైన వెంకటరామయ్య

వ్యవసాయాన్ని లాభసాటిగా మారుద్దాం : కలెక్టర్

గుంటూరు - పెదనందిపాడు

వ్యవసాయాన్ని లాభసాటిగా మారుద్దామని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అన్నారు. మండలంలోని పమిడివారిపాలెంలో మంగళవారం జరిగిన 'పొలం పిలుస్తోంది'లో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. రైతులు రెండు అంశాలపై తనకు ఫిర్యాదు చేసారని, అందులో బెంగాల్ గ్రామ్ విత్తనాల సబ్సిడీని పెంచాలని, అప్పాపురం ఛానల్ నుండి నీటి విడుదల చేయాలని కోరారని చెప్పారు. కొంత మంది రైతులు ప్రైవేట్ ఏజెన్సీల నుండి వరి విత్తనాలు కొన్నారని, అందులో కల్తీ వుండడం వల్ల కొన్ని రకాల వరి వంగడాలు ఏపుగాపెరగడం వల్ల పంట దిగుబడి దెబ్బతిని నష్టం సంభవించే ఆస్కారం వుందని ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. వీటిపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెగుళ్ల కారణంగా మిర్చి పంట తక్కువగా వేశారని, రబీలో శనగ, మొక్కజొన్న సాగుకు రైతులు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ నరసింహారావు మాట్లాడుతు 25 నుండి పశుగణన ప్రారంభమయ్యిందని, రైతులు సహకరించాలని కోరారు. పశువుల షెడ్లు నిర్మించుకోవడానికి 50 శాతం సబ్సిడీ ఉందన్నారు. ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ రవీంద్ర బాబు మాట్లాడుతూ కూరగాయలు, పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. 50 శాతం సబ్సిడీతో తైవాన్ స్ప్రేయర్లను అందిస్తున్నామన్నారు. అనంతరం పంటలను ఈకేవైసీ చేసిన ముగ్గురు రైతులకు ధ్రువపత్రాలు, ఒక తైవాన్ స్ప్రేయర్‌ను కలెక్టర్ అందించారు. ఏవో సుధారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



టిడిపి చిర్రావూరు గ్రామ అధ్యక్షునికి పలువురు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : చిర్రావూరు టిడిపి గ్రామ నూతన అధ్యక్షునిగా నియమితులైన కాసరగడ్డ శ్రీనివాసును మంగళవారం ప్రాతూరు, గుండిమెడ గ్రామాలకు చెందిన పలువురు టిడిపి నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో టిడిపి నియోజకవర్గం బీసీ సెల్ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, సిహెచ్.బుల్లిబాబు, బి.రాజు, జనసేన గుండిమెడ నాయకులు పి.వేణు ఉన్నారు.

హ్యూమన్ ఎక్సలెన్స్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ : స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల ఆధ్వర్యంలో మంగళవారం సిస్టర్ నివేదిత 158వ జయంతి ఉత్సవాల సందర్భంగా మాచర్ల శ్రీశైలం రోడ్‌లోని స్వామి వివేకానంద సేవాశ్రమంలో స్వామి వివేకానంద హ్యూమన్ ఎక్సలెన్స్ సెంటర్‌ను ప్రారంభిం చారు. ముఖ్య అతిథిగా జూలకంటి అక్కిరెడ్డి, ఆడిటోరి యం దాతలు హ్యాపీ ఆర్ట్ ఫౌండేషన్ రామకృష్ణ, అన్నపు రెడ్డి తిరుపతిరెడ్డి, తుమ్మ జోజిరెడ్డి, అల్లం ప్రతాపరెడ్డి, ప్రముఖ వైద్యులు గుర్రం రాజశేఖర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులు విద్యార్థులకు పాలిటెక్నిక్, ఏపీఆర్జేసీ, కంప్యూటర్స్, స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు ఈ ఆడిటోరియంను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమానికి ఉపాధ్యా యులు రత్నం అధ్యక్షత వహించగా శ్రీహర్ష కళాశాల డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, జానీబాషా, రిటైర్డ్ హెచ్ఎం పాపిరెడ్డి, ఎ.చంద్రయ్య, రామాంజి, చంద్రారావు, చెన్నారెడ్డి, లాల్ సాహెబ్, లక్ష్మీ, పి.ధనలక్ష్మి పాల్గొన్నారు.

పసికందును విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక పోలీసులు రంగంలోకి దిగారు. 15 రోజుల పసిబిడ్డను రూ.5 లక్షలకు విక్రయించేందుకు యత్నిస్తుండగా పట్టుకుని పసికందును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారు. బిడ్డను స్త్రీ,సిశు సంక్షేమ శాఖకు అప్పగించారు. అయితే పసికందు ఎవరు? తల్లిదండ్రులు ఎవరు? దీని వెనుక పాత్ర దారులు ఇంకెవరున్నారు? అనే విషయాలు విచారణలో తెలియాల్సి ఉందని సిఐ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన మరో జంటకూ ఈ కేసులో కీలక నిందితులని, వారి కోసమూ గాలిస్తున్నామని చెప్పారు. వారు పట్టుబడితే కేసు చిక్కుముడి విడే అవకాశం ఉందన్నారు.

రహదారి మరమ్మతులు ప్రారంభం

ప్రజాశక్తి - వినుకొండ : వినుకొండ-కారంపూడి-మాచర్ల రహదారి మరమ్మతు పనులను ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మంగళశారం ప్రారంభించారు. వినుకొండ విష్ణుకుండినగర్ వద్ద గుంతలపై ఎమ్మెల్యేతోపాటు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు కంకర పోసి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వినుకొండ నుంచి గుంటూరు వరకు 4లైన్ల రహదారికి నిధులొచ్చాయని, హైవే పూర్తయితే అభివృద్ధిలో వినుకొండకు ప్రాధాన్యం పెరుగుతుందని చెప్పారు. నియోజకవర్గంలో అన్ని రహదార్ల మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఇదిలా ఉండగా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నంబర్ 9933585666ను ఏర్పాటు చేస్తూ పోస్టర్లను ఎమ్మెల్యేతోపాటు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సెంట్రల్ లైటింగ్ దీపాలకు మరమ్మతులు చేయించి దీపావళి నాటికి అమర్చాలన్నారు. రోడ్లపైన అవుల సంచారం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటికి ఒకచోటకు చేర్చి సంరక్షిస్తామని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ వీధి దీపాలు, తాగునీటి సమస్యలు, పైపులైన్ లీకేజీ, శానిటేషన్ సమస్యలతో పాటు ఇతర ఇబ్బందులు ఉన్న వారు పేరు, చిరునామాతో 9933585666కు వాట్సాప్ మాత్రమే చేయాలని సూచించారు. గ్రీవెన్స్ నెంబర్‌కు వచ్చిన సమస్యలను 24 గంటల్లోగా పరిష్కరిస్తామన్నారు.

చలపతిరావు, విజయవర్ధన్‌రావులను విడుదల చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు : గత మూడు దశాబ్దాలుగా జీవిత ఖైదీ కఠిన కారగార శిక్ష అనుభవిస్తున్న 1993 చిలకలూరిపేట బస్సు దహనం కేసులో నిందితులు సాతులూరి చలపతిరావు, విజయవర్ధన్‌రావును మానవతా దక్పథంతో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విడుదల చేయాలని జీవిత ఖైదీల విడుదల సాధన సమితి నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర హోంమంత్రి అనిత, ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ విషయంలో ఇప్పటికే చర్చ జరుగుతుందని హోం మంత్రి పేర్కొన్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో చలపతిరావు సతీమణి రమణమ్మ, సాధన సమితి కన్వీనర్ రంగావజుల భరద్వాజ, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.జె.విద్యాసాగర్, సామాజిక కార్యకర్త భగత్ సింగ్, ఎన్.నాగార్జునరెడ్డి, వి.పవన్‌కుమార్, ఎన్.నీలాంబరం ఉన్నారు.

అనధికారిక బోర్‌వెల్స్ సీజ్ చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అనధికారికంగా నీటి విక్రయాలు చేస్తున్న బోర్‌వెల్స్‌ని సీజ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు పశ్చిమ, తూర్పు తహసిల్దార్లకు లేఖలు పంపామని, అటువంటి బోర్‌వెల్స్‌కి విద్యుత్ కనెక్షన్ కూడా తొలగించాలని సిపిడిసిఎల్ ఎస్.ఈ.లు లేఖ పంపామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోరంట్ల, రెడ్డిపాలెం, నల్లపాడు, చౌడవరం, పొత్తూరు, అంకిరెడ్డిపాలెం, పెద్ద పలకలూరు చుట్టూ పక్కల ప్రాంతాల్లో అనధికారికంగా బోర్లు వేసి, శక్తివంతమైన మోటార్ల ద్వారా నీటిని తోడి ట్యాంకర్ల ద్వారా విక్రయాలు చేయడం వలన పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు లేక స్థానిక ప్రజలు పలుమార్లు జిఎంసికి ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. ప్రజా ఫిర్యాదుల మేరకు ఆయా బోర్ వెల్స్‌ను సీజ్ చేయాలని సంబంధిత అధికారులకు లేఖలు రాసినట్లు తెలిపారు.

బహిరంగ ప్రకటన

చిత్తూరు జిల్లా, తుకివాకం, నియర్ ఆద్య హోమ్స్ అపార్ట్‌మెంట్, వసుంధర నగర్, డోర్ నెం 12-117 (P) నివాసి అయిన వెంగల పానకాలు గారి కుమారులు అయిన **1) వెంగల రాజగోపాల్ రావు 2) వెంగల జ్యోతి బసు** గార్ల ద్వార సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింట్స్ అయిన **1) వెంగల రాజగోపాల్ రావు 2) వెంగల జ్యోతి బసు** గారికి వారి తాతయ్య గారు అయిన మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామాం, బావన రుషిస్వామి గుడిదగ్గర, డోర్ నెం 2-32 నివాసి వెంగల పానకాలు కుమారుడైన **వెంగల శ్రీరాములు** గారు ది.30-11-2020 తేదిన S.R.O. మంగళగిరి నందు ఒక వీలునామా రిజిస్టార్ కాబడినది. సదరు వీలునామా రిజిస్టర్ నెం BK III 221/2020 తేది. 30-11-2020 న రిజిస్ట్రార్ కాబడినది. అయితే ఇటీవల నా క్లయింట్ యొక్క తాతయ్య గారైన **వెంగల శ్రీరాములు** గారు ది 12-09- 2024 ఆత్మకూరు గ్రామంలో చనిపోయినారు మరియు నా క్లయింట్స్ యొక్క నాయనమ్మ గారైన **వెంగల లక్ష్మినరసమ్మ** గారు ది. 27-09-2024 ఆత్మకూరు గ్రామంలో చనిపోయినారు.

నా క్లయింట్ యొక్క తాతయ్య మరియు నాయనమ్మ గార్లు చనిపోయినందున వీలునామాలో వ్రాసి రిజిస్ట్రార్ కాబడిన ఆస్థి నా క్లయింట్స్ నకు సంక్రమించి తదాది నుండి నేటి వరకు సదరు స్థిరాస్తిని నా క్లయింట్స్ సర్వ సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో నిర్వివాదముగా అనుభవించుచున్నారు. సదరు సంక్రమించిన ఆస్తులను వారి వారి పేర్లతో నమోదు చేసుకొనుటకు గాను ఫ్యామిలీమెంబర్స్ సర్టిఫికేట్ కొరకు అప్లై చేసుకొనుటకు నిమిత్తం శ్రీ మంగళగిరి తహసిల్దార్ వారికీ అర్జీ దాఖలు చేయగా వారు పేపర్ ప్రకటన అడిగియున్నారు.

నా క్లయింట్ అయిన వెంగల రాజగోపాల్ రావు స్వాధీన పరచుకొని సమస్త హక్కులతో అనుభవించుచున్న

1. గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ పంచాయతి గ్రామా డి.నెం.30-1 లో గల పడమర వైపు గల య.0.36 1/2 సెంట్లు
2. గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ పంచాయతి గ్రామా డి.నెం.207/2 లో దక్షణం వైపు గల చ.గ 111.8 లు ఆర్.సి.సి.డాబా మరియు పెంకుటిల్లు.
3. గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామా పంచాయతి గ్రామా డి.నెం.207/2 లో డోర్ నెం 3-38 గల చ.గ 26 లు ఖాళీ స్థలము.

మరియు నా క్లయింట్ అయిన వెంగల జ్యోతి బసు స్వాధీన పరచుకొని సమస్త హక్కులతో అనుభవించుచున్న

1. గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామా పంచాయతి గ్రామా డి.నెం.30-1 లో గల తూర్పు వైపు గల య.0.36 1/2 సెంట్లు
2. గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామా పంచాయతి గ్రామా డి.నెం.207/2 లో ఉత్తరం వైపు గల చ.గ 111.8 లు ఆర్.సి.సి.డాబా మరియు పెంకుటిల్లు.
3. గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామా పంచాయతి గ్రామా డి.నెం.207/2 లో డోర్ నెం 3-38 గల చ.గ 26 లు ఖాళీ స్థలము.

ఈ ఆస్థి గురించి ఎవరికైన ఏ విధమైన క్లెయిమ్లు గాని, అభ్యంతరములు వగైరాలు గాని, వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోగ శ్రీ మంగళగిరి తహసిల్దార్ గారికి లికిత పుర్వంగా తెలియజేయ వలసిందిగా కోరటమైనది.

గడువు లోపల ఎటువంటి అభ్యంతరాలు రాని యెడల షెడ్యూల్ ఆస్థి నిష్కేచి ఆస్తిగా భావించి **1) వెంగల రాజగోపాల్ రావు 2) వెంగల జ్యోతి బసు** అను నా క్లయింట్స్ యెక్క పేర్లతో ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికేట్ మంజూరు చేయబడును అని ఇందుమూలం గా తెలియజేయుటమైనది.

మంగళగిరి,
తారీఖు :28-10-2024

బుల్లా చందు, B. Tech, B.L.
బుల్లా రమేష్ బాబు, B.A., L.L.B.
అడ్వకేట్ & నోటరి,
గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్
డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, గుంటూరు జిల్లా,
సెల్ : 9394076578

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) నరసరావుపేట వారి కోర్టులో...
O.S. 19/2024

Between :
యేరువ సుజాత మరియు ఇతరులు .... వాదులు
Vs
పసుపులేటి రాజేశ్వరి ... ప్రతివాది

To :
పసుపులేటి రాజేశ్వరి W/o రంగబాబు,
నివాసము డోర్ నెం. 30-551, మార్కాపురం రోడ్డు,
వినుకొండ, పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాను, వాదులు మీ మీద పైన తెలిపిన కోర్టులో టైటిల్ డిక్లరేషన్ కొరకు దావాను వేసియున్నారు. సదరు దావాలో మీకు పలుమార్లు సమన్లు పంపగా, మీరు ఉద్దేశ్య పూర్వకంగా తీసుకోనందున, శ్రీకోర్టువారు మీకు ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తమై ఉత్తర్వులు జారీ చేసినందున ది. 14-11-2024 వ తేదీ ఉ॥10-30 ని॥ లకు, మీరు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని లేదా వకీలు ద్వారాగాని హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపు కోవలసినది. లేనియెడల, మీ పరోక్షమందు, చట్ట ప్రకారము తీర్మానము చేయబడు నని ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం.)

వాయిదా తేది. 14-11-2024

శ్రీ యం. సుబ్బారావు
శ్రీ ఎ. మహేష్ రెడ్డి
వాదుల తరుపు అడ్వకేట్స్
నరసరావుపేట.
సెల్. 9866738537

ప్రకటన
తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు
ఇ.పి. నెం. 200/2023 ఓ.యస్.నెం. 210/2007

బిట్వీన్ :
మద్దిపట్ల ప్రసూనాంబ .... డిహెచ్‌ఆర్
వర్సెస్
గొడవర్తి వెంకటేశ్వర్లు అండ్ ఇతరులు .... జెడిఆర్స్

డిహెచ్‌ఆర్ తరపు దాఖలు చేసుకున్న పేపరు ప్రకటన

జెడిఆర్ నెం.3 : గొడవర్తి వెంకట ప్రశాంతి, తండ్రి : వెంకటేశ్వర్లు (లేటు), వయస్సు 30 సం॥లు, పోతుమర్రు గ్రామం, వేమూరు మండలం.
జెడిఆర్ నెం.4 : గొడవర్తి స్రవంతి, తండ్రి :జి.వెంకటేశ్వర్లు (లేటు), వయస్సు 28 సం॥లు, పోతుమర్రు గ్రామం, వేమూరు మండలం.
జెడిఆర్ నెం.5 : గొడవర్తి బింధుమాధవి, తండ్రి :జి.వెంకటేశ్వర్లు (లేటు), వయస్సు 26 సం॥లు, పోతుమర్రు గ్రామం, వేమూరు మండలం.
జెడిఆర్ నెం.6 : గొడవర్తి పావని, తండ్రి :జి.వెంకటేశ్వర్లు (లేటు), వయస్సు 24 సం॥లు, పోతుమర్రు గ్రామం, వేమూరు మండలం.

డిహెచ్‌ఆర్ యీ పై నెంబరు ఇ.పి.లో జెడిఆర్ 3 టు జెడిఆర్ 6 వారలకు కోర్టువారి ద్వారా, పోస్టు ద్వారా ఎన్నిసార్లు ఆర్డర్ 21 రూల్ 22 నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున యీ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు ఆర్డరు వేసియున్నారు. ది. 14-11-2024న సదరు ఇ.పి. మీ నోటీసులకై వాయిదా అయివున్నది. కావున ది. 14-11-2024న ఉదయం 10-30 గం.లకు యీ పై కోర్టునందు హాజరై మీమీ ఆక్షేపణలు తెలియజేసుకొన వలెను. అలా కాని యెడల దావా మీ పరోక్షమందు తీర్మానించ బడునని యీ ప్రకటన ద్వారా మీకు తెలియజేయుచున్నాము.

వాయిదా : 14-11-2024

మద్ది మల్లిఖార్జునరావు,
డిక్రీహోల్డర్ తరపు అద్వకేటు.

ప్రకటన
తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు
ఇ.పి. నెం. 195/2023 ఓ.యస్.నెం. 179/2006

బిట్వీన్ :
మద్దిపట్ల జనార్ధనరావు .... డిహెచ్‌ఆర్
వర్సెస్
గొడవర్తి వెంకటేశ్వర్లు అండ్ ఇతరులు .... జెడిఆర్స్

డిహెచ్‌ఆర్ తరపు దాఖలు చేసుకున్న పేపరు ప్రకటన

జెడిఆర్ నెం.3 : గొడవర్తి వెంకట ప్రశాంతి, తండ్రి : వెంకటేశ్వర్లు (లేటు), వయస్సు 30 సం॥లు, పోతుమర్రు గ్రామం, వేమూరు మండలం.
జెడిఆర్ నెం.4 : గొడవర్తి స్రవంతి, తండ్రి :జి.వెంకటేశ్వర్లు (లేటు), వయస్సు 28 సం॥లు, పోతుమర్రు గ్రామం, వేమూరు మండలం.
జెడిఆర్ నెం.5 : గొడవర్తి బింధుమాధవి, తండ్రి :జి.వెంకటేశ్వర్లు (లేటు), వయస్సు 26 సం॥లు, పోతుమర్రు గ్రామం, వేమూరు మండలం.
జెడిఆర్ నెం.6 : గొడవర్తి పావని, తండ్రి :జి.వెంకటేశ్వర్లు (లేటు), వయస్సు 24 సం॥లు, పోతుమర్రు గ్రామం, వేమూరు మండలం.

డిహెచ్‌ఆర్ యీ పై నెంబరు ఇ.పి.లో జెడిఆర్ 3 టు జెడిఆర్ 6 వారలకు కోర్టువారి ద్వారా, పోస్టు ద్వారా ఎన్నిసార్లు ఆర్డర్ 21 రూల్ 22 నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున యీ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు ఆర్డరు వేసియున్నారు. ది. 14-11-2024న సదరు ఇ.పి. మీ నోటీసులకై వాయిదా అయివున్నది. కావున ది. 14-11-2024న ఉదయం 10-30 గం.లకు యీ పై కోర్టునందు హాజరై మీమీ ఆక్షేపణలు తెలియ జేసుకొన వలెను. అలా కాని యెడల దావా మీ పరోక్షమందు తీర్మానించ బడునని యీ ప్రకటన ద్వారా మీకు తెలియజేయుచున్నాము.

వాయిదా : 14-11-2024

మద్ది మల్లిఖార్జునరావు,
డిక్రీహోల్డర్ తరపు అద్వకేటు.

ముప్పాళ్లలో బుల్లెట్ వాహనం చోరీ

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఎ ముప్పాళ్ళ గ్రామంలో పట్టపగలే బుల్లెట్ (ద్విచక్ర) వాహనం మంగళవారం చోరీకి గురైంది. గ్రామానికి చెందిన ఉన్నం భరత్ ఇంటి ముందర బుల్లెట్‌ను ఉంచి దుకాణం వద్దకు వెళ్లాడు. మధ్యాహ్నం ఇంటికి తిరిగి రాగా అక్కడ బుల్లెట్ కనపడక పోవడంతో చుట్టుపక్కల వారిని విచారించగా ఇద్దరు వ్యక్తులు బుల్లెట్ ను నెట్టుకుంటూ తీసుకెళ్లటం చూసామని చెప్పడంతో సమీపంలోని సీసీ కెమెరాలు పరిశీలించగా అందులో మరో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులు బుల్లెట్ వాహనాన్ని నెట్టుతో తీసుకువెళ్లారు. మొత్తం నలుగురు వ్యక్తులు చోరీలో పాల్గొన్నట్లు గుర్తించారు. చోరీ చేయడానికి ముందు ఆ ప్రాంతంలో ఆ వ్యక్తులు రెక్కి నిర్వహించినట్టు గ్రామస్తులు తెలిపారు. చోరీ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఊడిజెర్ల గ్రామంలో సెప్టెంబరు 29న అర్ధరాత్రి సమయంలో ఎర్రం కృష్ణారెడ్డికి చెందిన హెూండా షైన్ వాహనాన్ని కూడా గుర్తు తెలియని వ్యక్తులు ఇదే తరహాలో చోరీ చేశారు. బాధితుడు ద్విచక్ర వాహనం చోరీపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మండలంలో జరుగుతున్న వరుస చోరీలతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పట్టపగలే దొంగలు చాకచక్యంగా వారి పని చేసేస్తున్నారు. జరుగుతున్న దొంగతనాలపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి చోరీలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన దండా లక్ష్మీరాజ్యం భర్త బ్రహ్మానందం ఫ్లాట్ నెం.301, మంజునాధ అపార్టుమెంట్, ప్రకాష్ నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా ప్రస్తుత నివాసం పామ్ స్ప్రింగ్స్, ఫ్లాట్ నెం.1602. జి.టి.రోడ్డు, గుంటూరు సిటీ వారి వద్ద నుంచి సంజాయిషి పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు రావెల సత్యనారాయణ వగైరాల వద్ద నుంచి గుంటూరు సిటీ, విధ్యానగర్ లోని తిరుమల గ్రాండ్ అపార్టుమెంట్ నందు రెండోవ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.301 కొనుగోలు చేసి తన పేరు మీద ది.19-10-2015వ తేదిన కోరిటిపాడు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయం నందు **ద.నెం. 6488/2015** గా రిజిష్టర్ చేయించుకొని ఉన్నారు. నా క్లయింట్ ది.18-10-2024వ తేదీన నా క్లయింట్ పై తెలిపిన ఒరిజినల్ దస్తావేజును ఫోటోస్టాట్ తీయించుకొను నిమిత్తం తన ఇంటి వద్దనుంచి లాలాపేటలోని ఓ జీరాక్స్ షాపు వద్దకు వెళ్ళి చూసుకొనగా పై తెలిపిన ఒరిజినల్ దస్తావేజు కనిపించుటలేదు. కావున ఎవరికైననూ పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజు దొరికిన యెడల సదరు దస్తావేజును నా క్లయింటుకు గాని ఈ కింద అడ్రసుకు సమాచారం ఇవ్వగలరని కోరుతున్నాము.

యడ్లపల్లి కోటేశ్వరరావు, అడ్వకేట్
2/18, బ్రాడీపేట, గుంటూరు
సెల్:9397107449

ఉద్యోగ ప్రకటన

పల్నాడు జిల్లా, నకరికల్లు మండలం చల్లగుండ్ల గ్రామం నందు గల RGM PH Aided ఉన్నత పాఠశాల నందు ఖాళీగా ఉన్న Aided S.A. Maths, S.A(B.Science), Gr-II తెలుగు పండిట్, Gr-II హిందీ పండిట్ పోస్టులు ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.1 (P.S-2) Dept. తేది.01-01-1994 మరియు జిల్లా విద్యా శాఖాధికారి వారి లేఖ Lr.Rc.No.858/A2/ 2024 (Court case) తేది. 19-10-2024 ననుసరించి భర్తీ చేయుటకుగాను అర్హతగల మరియు AP TET Norms ప్రకారం అభ్యర్థులు స్వయంగా గాని, రిజిష్టర్డు పోస్టు ద్వారా గాని, CSE.AP.gov.in, online లలో గాని పాఠశాలకు ది.29-10-2024 నుండి ది.12-11-2024వ తేది సాయంత్రం 5 గంటలలోపుగా అందునట్లుగా ధరఖాస్తులు పంపవలసియున్నది. ధరఖాస్తుతో పాటు విద్యార్హతలు గల నకళ్ళు, ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి రిజిస్ట్రేషన్ కాపీ, AP TET క్వాలిఫై కాపీ జతపరచవలెను. వయో పరిమితి : OCకి 21సం॥ నుండి 42 సం॥వరకు, BC, SC, STలకు 5సం॥లు సడలింపు.

ఖాళీల వివరములు : SA(Maths) - O.C(G)-01, S.A(B.S) - O.C(G)- 01, Gr-II T.P - O.C(G)- 01, Gr-II H.P - O.C(G)-01.

ధరఖాస్తులు పంపవలసిన చిరునామా :

కరస్పాండెంట్, RGM High School for PHC,
Challagundla - 522615, Nekarikallu(Md), PALNADU(Dt).

పబ్లిక్ నోటీసు

నాక్లయింట్సు అయిన 1. వేల్పుల శేషానంద కుమర్, 2. V. రామ ప్రసన్న 3. V అనుదీప్ శ్రీనివాస్ వద్ద నుండి సంజాయిషి పొంది జారీ చేసిన పబ్లిక్ నోటీసు. నా క్లైంట్లు No.1 భార్య, No.2,3 తల్లి గారైన శ్రీమతి V. దేవమణి ఈ క్రింది షెడ్యూలు ఆస్తులలో చట్టరీత్యా సగభాగమునకు హక్కుదారులు, ఆమె మరణానంతరము నా క్లైంట్స్ 1 To 3 సహజ వారసులు, కనుక ఈ క్రింది ఆస్తులలో సగభాగానికి వారసులు. కానీ వారి పరోక్షంలో కురగంటి చినపున్నయ్య @ పున్నయ్య, కురగంటి ప్రభాకరరావులు కుమ్మక్కై చేయు అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు కోర్టు పరిధిలో చెల్లవని, నా క్లైంట్స్ యొక్క సంతకములు లేకుండా పై ఇరువురు దురుద్దేశంతో చేయు లావాదేవీలు చట్టరీత్యా చెల్లవని ఈ నోటీసు ద్వారా పబ్లిక్‌కు తెలియజేయడమైనది. ఈ క్రింది పేర్కొన్న ఆస్తులను అమ్మినా, కొనినా, అగ్రిమెంట్లు వ్రాయించుకొనిన చేసిన వారిపై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోబడును.

షెడ్యూలు ఆస్తులు - హద్దులు

Sl.No	S.No	Extent	Village	తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం
1	D.No.1211/3	AC.0.75 Agri. Land	Tadikonda (Vill) & Mandal Guntur(Dist)	డి.సుందరరావు	కె.రత్తమ్మ	జి.కోటయ్య	ఎమ్.రాజారావు
2	D.No.1211/3	AC.1.10 Cents Agri. Land	-do-	వి.సాంబయ్య	డొంక	టి.శేషారెడ్డి ఇతరులు	కె.రామయ్య
3	D.No.1138	AC.1.45 Cents Agri. Land	-do-	కూరపాటి రాజు	పాలేటి రమేష్‌బాబు	మేడసాని మోహన్ & రమేష్	కె.పుల్లారావు & ఏసోబు
4	D.No.5/112A 484	RCC House 0.02 Cents	Neerukonda Guntur(Dist)	Public Road	కొండ	కె.రమేష్	కె.పెద్ద పున్నయ్య
5	1-728/C-95 S.No.299	RCC House 0.02 Cents	Mangalagiri Town, 28thWard	వై.భూలక్ష్మీ	కె.పెద్ద పున్నయ్య	పికె.షణ్ము గం	రోడ్

ఇట్లు
Dr.S.S.S. JAYARAJU
Rtd. Dist Judge
Advocate, High Court of A.P
Cell 9440235617,7989409492.
Office : Bharatapet ,Guntur .

ఒకరిమీద ఒకరు ఫిర్యాదు

టిడిపి, వైసిపి గ్రూపులపై కేసు నమోదు చేసిన పోలీసులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం కొమెరపూడి గ్రామంలో వైసీపీ, టిడిపి గ్రూపుల మధ్య ఇటీవల జరిగిన ఘర్షణలో ఇరువురి మీద సత్తెనపల్లి రూరల్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. వైసిపి కి షేక్ మహమ్మద్ ఆలీ ఫిర్యాదు మేరకు టిడిపికి చెందిన షేక్ హారుణ్ మరో 7గురిపై కేసు నమోదు చేశారు. టిడిపి కి చెందిన షేక్ జూఫికర్ ఫిర్యాదు మేరకు వైసిపికి చెందిన మందులపాలెం మహబూబ్ సుభానీ మరో 9 మంది మీద బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సత్తెనపల్లి రూరల్ సిఐ పి శ్రీనివాసరావు తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని తగలబెట్టిన గుర్తుతెలియని దుండగులు

ప్రజాశక్తి - దాచేపల్లి

మండలంలోని మాదినపాడు గ్రామంలో ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి తగలబెట్టారు. గ్రామానికి చెందిన షేక్ సైదావలి ఇంట్లో పార్కు చేసిన బైకును తగలబెట్టారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. స్థానిక ఎస్సై సౌందర్ రాజన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి - బెల్లంకొండ

పిడుగురాళ్ళ పట్టణం నుండి గుంటూరు వెళ్ళే మార్గంలో రసూల్ పేట్ ప్రాంతంలోని బత్తుల నాగరాజు (55) రోడ్డు మార్జిన్‌లో నడుచుకుంటూ వస్తుండగా గుంటూరు నుండి మాచర్ల వసున్న ఆర్టీసీ బస్ ఢీ కొట్టడంతో తలకి గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకొన్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి మృతుడి భౌతికకాయాన్ని పోస్ట్ మర్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. మృతుని స్వగ్రామం బెల్లంకొండ మండలం నాగిరెడ్డి పాలెం గ్రామ స్తునిగా గుర్తించి కుటుంబ సభ్యులకు తెలియ పరిచామని పోలీసులు తెలిపారు.

చోరీ కేసులో నిందితుడుకి రిమాండ్

ప్రజాశక్తి - దాచేపల్లి

దొంగతనం కేసులో నిందితులు అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు మంగళవారం స్థానిక ఎస్సై జి పాపారావు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం 2024 ఏప్రిల్ నెలలో నగర పంచాయతీ పరిధిలోని నడికూడి గ్రామంలో ఒక ఇంట్లోకి ప్రవేశించి దొంగతనం చేసిన కేసులో నిందితుడు అచ్చి సైదారావు ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పీడీ బాలు నాయక్

పల్నాడులో 10,707 మంది నిరక్షరాస్యులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచడంతో పాటు నిరక్షరాస్యతను నిర్మిలించేందుకు అధికారులు కృషి చేయాలని వివిధ శాఖల అధికారులకు డిఆర్‌డిఎ పీడీ బాలునాయక్ సూచించారు. నరసరావుపేట మండలం కోటప్పకొండ వద్ద గల డిఆర్‌డిఎ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారులు, మండల పరిషత్ అభివద్ధి అధికారులు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లకు మంగళవారం జరిగిన ఉల్లాస్ శిక్షణా కార్యక్రమంలో బాలు నాయక్ మాట్లాడారు. జిల్లాలో నిరక్షరాస్యులు 10707 మంది ఉన్నారని, వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని కోరారు. అడల్ట్ ఎడ్యుకేషన్ నోడల్ అధికారి కృష్ణ మాట్లాడుతూ పల్నాడు జిల్లాను అక్షరాస్యతల్లో అభివృద్ధి పథంలో ఉండేలా అందరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో ఏపీఓ మల్లికార్జున, పర్యవేక్షకులు రవి గోవర్ధన్, రఘునాథబాబు, నాగేశ్వరరావు, రిసోర్స్ పర్సన్‌లు ప్రియదర్శిని, కృష్ణప్రియ పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 54 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - క్రోసూరు

స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో మంగళవారం జాబ్‌మేళా నిర్వహించారు. 4 కంపెనీల ప్రతినిధులు చేపట్టిన ఇంటర్వ్యూలకు 141 మంది హాజరవగా 54 మందిని వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఇ.తమ్మాజిరావు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బి.వి.రమాదేవి, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో సచివాలయ ఉద్యోగి ప్రతిభ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రభుత్వ ఉద్యోగులకు నరసరావుపేటలోని కోడెల శివప్రసాదరావు స్టేడియంలో మంగళశారం క్రీడా పోటీలు నిర్వహించారు. బ్యాడ్మింటన్‌లో చిలకలూరిపేట మండలం మురికిపూడి గ్రామ సచివాలయ ఎఇఒ (వ్యవసాయ విస్తీర్ణ అధికారిగా) జుజ్జారపు నాగరాజు ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వచ్చేనెల 8న విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో నాగరాజు పాల్గొననున్నారు. ఆయన్ను వ్యవసాయ సహాయ సంచాలకు కె.మస్తానమ్మ, మండల వ్యవసాయాధికారి శ్రీలత, తోటి ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది అభినందించారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - పెదకూరపాడు : మండలంలోని 10 మందికి రూ.13,60,392 సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మంగళశారం స్థానిక తన కార్యాలయంలో అందించారు. నియోజకవర్గం వ్యాప్తంగా మొదటిసారిగా 27 మందికి రూ.22,72,539 మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎ.రమేష్, ఎం.గంగాధర్, బుల్లిబాబు, ఎం.సుబ్బయ్య, ప్రసాద్, శివయ్య, మల్లికార్జున్ పాల్గొన్నారు.

చిన్న రుణాలతో సరిపెట్టుకోవద్దు..

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ప్రతి వ్యక్తి చిన్న మొత్తాల లోన్లతో తృప్తి చెందకుండా ఎక్కువ మొత్తంలో లోను పొంది, పరిశ్రమలు పెట్టే స్థాయికి ఎదగాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సత్తెనపల్లి శాఖ మేనేజర్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు. ఆర్థిక అక్షరాస్యతపై సత్తెనపల్లి ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలోని అనేక అవకాశాలను ఖాతాదారులందరూ ఉపయోగించుకొని కలలను సాకారం చేసుకోవాలన్నారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి లాంటి ప్రమాద బీమా లాంటి ఖాతాలు ప్రతిఒక్కరూ కలిగి వుండాలని సూచించారు. సదస్సుకు అధ్యక్షత వహించిన ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్‌పాల్ మాట్లాడుతూ బ్యాంకు రుణాల ద్వారా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ల్యాంప్ సంస్థ రిసోర్స్ పర్సన్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి మహిళ తన పరిధిలోని అందరితో బ్యాంక్ ఖాతాలను తెరిపించి, లావాదేవీలు జరిగే విధంగా చూడాలని, తద్వారా బ్యాంక్ రుణం పొందే విధంగా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. మెప్మా టౌన్‌మిషన్ కో-ఆర్డినేటర్ మొహమ్మద్ ఖాజావలి మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా పొందే వివిధ సబ్సిడీ లోనులతో పాటుగా ఆటల్ పెన్షన్, సుకన్య సమృద్ధి యోజన తదితర పథకాల గురించి వివరించారు. ల్యాంప్ సంస్థ రిసోర్స్ పర్సన్ షేక్ బాజీ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరగాళ్ళ తో అప్రమత్తంగా ఉండాలని, తెలియని ఫోన్‌కాల్స్‌తో మాట్లాడకూడదని చెప్పారు. అనవసర వెబ్సైట్‌లకు దూరంగా వుండాలన్నారు. కార్యక్రమంలో సత్తెనపల్లి మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్స్ చిన్నజాన్సి, శ్రీలక్ష్మి, ఆర్పీలు, రైతులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు..

మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ నాయక్

సిఐటియు కార్యాలయంలో పట్టభద్రుల ఓట్ల నమోదు కేంద్రం

ప్రజాశక్తి - మాచర్ల

ఉమ్మడి కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో ఓటు వేసేందుకు పట్టభద్రులు ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలని సిఐటియు నాయకులు బండ్ల మహేష్ కోరారు. పట్టణంలోని సిఐటియు ప్రాంతీయ కార్యాలయంలో ఓటరు నమోదు కేంద్రాన్ని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి కేళం ఆదినారాయణ మంగళవారం ప్రారంభించారు. మహేష్ మాట్లాడుతూ 2021 సెప్టెంబర్ 30 లోపు డిగ్రీ పట్టా పొందిన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటు నమోదుకు డిగ్రీ ప్రొవిజినల్ లేదా ఒరిజినల్ డిగ్రీ ధ్రువపత్రం, ఆధార్ నకలు, ఓటరు ఐడీ, పాస్‌పోర్టు ఫొటో, ఫోన్ నంబర్, ప్రతీ పత్రంపైనా స్వీయ, గెజిటెడ్ అధికారి ధ్రువీకరణలు వుండాలని తెలిపారు. వీటిని ఓటు దరఖాస్తు ఫారం-18కు జత చేసి ఇవ్వాలన్నారు. సమాచారం కోసం 9703411948, 9390012049 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కన్వీనర్ కె.సాయికుమార్, పిడుగురాళ్ల పట్టణ అధ్యక్షులు కె.రోహిత్ ఆనంద్, ఎం.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

దరఖాస్తును ఆవిష్కరిస్తున్న నాయకులు

దుకాణదార్లతో మాట్లాడుతున్న టి.తులసి

మద్యం షాపును పరిశలిస్తున్న సిఐ డి.వెంకటేశ్వర్లు

మద్యాన్ని అధిక ధరలకు అమ్మితే లైసెన్స్ రద్దు

ప్రజాశక్తి - క్రోసూరు

ప్రైవేటు మద్యం షాపుల నిర్వాహకులతో ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ టి.తులసి మంగళవారం సమావేశమయ్యారు. అనధికార మద్యం విక్రయించొద్దని, బెల్ట్ దుకాణాలు నడపొద్దని చెప్పారు. బెల్టు షాపులు నిర్వహించినా, అధిక ధరలకు మద్యం అమ్మినా వారి మద్యం దుకాణ లైసెన్సు రద్దుతోపాటు కఠిన చర్యలు తప్పవన్నారు. అనుమానితులను బైండోవర్ చేస్తామని, వారు నేరాలకు పాల్పడితే కేసుల నమోదుతోపాటు పీడీ చట్టాన్నీ ప్రయోగిస్తామన్నారు. సమావేశంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎస్ఐ టి.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

ఎంఆర్‌పి ధరలకే మద్యాన్ని విక్రయించాలని ఈపూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ డి.వెంకటేశ్వర్లు అన్నారు. ఈపూరు స్టేషన్ పరిధిలోని ఈపూరు, రొంపిచర్ల, బొల్లాపల్లి మండలలాలోని మద్యం షాపులను మంగళవారం ఆయన ఎస్ఐ కె.శ్రీనివాసరావుతో కలిసి తనిఖీ చేశారు. ఎంఆర్‌పి కంటే అధికంగా అమ్మితే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అక్రమ మద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.

అంతర్జాతీయ కామెల్ సఫారి శిక్షణకు ఎన్ఇసి క్యాడెట్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాజస్థాన్‌లోని జైసల్మీర్ లో వచ్చే నెల 14 నుండి 23 వరకు జరగనున్న అంతర్జాతీయ కామెల్ సఫారి శిక్షణా శిబిరానికి నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల ఎన్.సి.సి క్యాడెట్లు ఎంపికయ్యారని కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఎన్‌సిసి 23వ ఆంధ్ర బెటాలియన్ నుండి అందిన ఆదేశాల ప్రకారం నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్న ఎం.హేమంత్, ఎన్.సాహిత్యరెడ్డి అంతర్జాతీయ క్యాంపులో భారతదేశం తరపున పాల్గొంటారని తెలిపారు. కళాశాల వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, మిట్టపల్లి రమేష్‌బాబు మాట్లాడుతూ భారతదేశ కేడెట్లతో పాటు ఖాజకిస్తాన్, నేపాల్‌కు చెందిన కేడెట్లు కూడా ఈ క్యాంపులో పాల్గొంటారని తెలిపారు. శిబిరంలో ఒంటెల మీద సఫారి చేస్తూ ఎడారి ప్రాంతం, స్థానిక సంస్కృతిని గురించి తెలుసుకోవటం, ప్రకృతి అందాలను వీక్షించటం లాంటి అరుదైన అవకాశం దొరుకుతుందన్నారు. క్యాడెట్లు అద్భుతమైన అవకాశాలను అందిపుచ్చుకోవటంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న 23వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సునీల్ గౌతమ్, బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. శిబిరానికి ఎంపికైన వారిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సునీల్, ఎన్‌సిసి అధికారి మేడికొండ రాజేష్‌బాబు, 23వ ఆంధ్ర బెటాలియన్ ట్రైనింగ్ జెసిఓ రేఖరాం సింగ్, బి.హెచ్.ఎం రమేష్ అభినందించారు.

జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు జొన్నలగడ్డ జెడ్‌పి విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈనెల 26 నుండి 28 వరకు ఎన్టీఆర్ కృష్ణ జిల్లాలోని నున్న ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 68వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సైక్లింగ్ పోటీల్లో నరసరావుపేట మండలంలోని జొన్నగడ్డ జెడ్‌పి పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-19 బాలుర 20 కిలోమీటర్ల మాస్‌స్టార్ట్‌లో జెడి.ప్రసన్నకుమార్ మొదటి స్థానం కైవసం చేసుకున్నారు. అండర్-17 బాలుర 10 కిలోమీటర్ల టైం ట్రైల్స్ విభాగంలో ఎం.శశికుమార్ ద్వితీయ స్థానం, అండర్-17 బాలికల 10 కిలోమీటర్ల ట్రైన్ ప్రైస్ విభాగంలో కె.బిందు పూర్ణిమ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. వీరు ముగ్గురూ డిసెంబర్‌లో బీహార్‌లోని పాట్నాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. కాగా అండర్-14 బాలికల ట్రాక్ టైం ట్రైల్స్ విభాగంలో ఇదే పాఠశాలకు చెందిన కె.రిబ్కారాణి తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. వీరిని హెచ్‌ఎం మల్లికార్జునరావు, పిఇటిలు సునీల్, సంగీతలక్ష్మి, ఉపాధ్యాయులు సుభాని, సాంబశివరావు, చంద్రశేఖర్, నళిని, గ్రేస్ మేరీ, ఆదిలక్ష్మి, పద్మజ, సురేఖ, శ్రీనివాసరావు, పాఠశాల కమిటీ చైర్మన్ అభినందించారు.

అర్హులను ఓటర్లుగా చేర్చండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సంక్షిప్త ఓటర్ నమోదు కార్యక్రమం-2025కు సంబంధించి ఓటరు నమోదుపై ముసాయిదాను నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం మంగళవారం వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేశారు. నవంబర్ 28వ తారీకు వరకు నూతన క్లైములు, నూతన ఓటర్లు జత చేయడం, మార్పులు చేర్పులు ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 4 రోజులు పాటు ప్రత్యేక క్యాంపైన్ 2వ శనివారం, ఆదివారం ఎలక్షన్ కమిషన్ సూచించిన సెలవు దినాలలో నిర్వహిస్తామన్నారు. మరింతమంది ఓటు హక్కు లేని వారు ఓటు హక్కు కలిగించుకునేలా రాజకీయ పార్టీ ప్రతినిధులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్, టిడిపి నాయకులు గూడూరి శేఖర్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ బాషా, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా ముసాయిదాను అందిస్తున్న డిఆర్ఒ

సోలా ఆశయాలు ముందుకు తీసుకెళ్లడమే ఘన నివాళి

ముత్యాలరావు సంస్మరణ సభలో వక్తలు

సోలా ముత్యాలరావు సంస్మరణ సభలో మాట్లాడుతున్న పాశం రామారావు

ప్రజాశక్తి-తాడేపల్లి

సిపిఎం పార్టీలో అంచలంచలుగా ఎదిగి వివిధ ప్రజా సంఘాల్లో పనిచేసిన సోలా ముత్యాలరావు అభినందనీయులని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఘననివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు తెలిపారు. ఈ నెల 19వ తేదీ న అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం పట్టణ నాయకులు సోలా ముత్యాలరావు సమస్మరణ సభ మంగళవారం తాడేపల్లి నెహ్రూ బొమ్మ సెంటర్లో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ముందుగా ముత్యాలరావు చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమం నుండి ప్రస్థానం మొదలుపెట్టి యువజన సంఘం (డివైఎఫ్ఐ) పని చేసి యువతి యువకులను కూడగట్టి వారి హక్కుల కోసం పోరాడారని చెప్పారు. వ్యవసాయ కార్మికుల కూలిరేట్ల పెంపుదల కోసం, గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యల పరిష్కారం కోసం ఆయా సంఘాల్లో పనిచేశారని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే ముక్కుసూటిగా మాట్లాడేవారని చెప్పారు. కేంద్రంలో రాష్ట్రంలో పాలక పార్టీలు అవలంబిస్తున్న మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలను ముత్యాలరావుస్ఫూర్తితో ప్రతిఘటిస్తామని చెప్పారు. ప్రజా ఉద్యమాలకు ప్రజల మద్దతును ఆయన కోరారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకరకంగా, ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మరో రకంగా మాట్లాడటం ఈరోజు బూర్జువా పార్టీలకు మామూలు అయిందని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పిన ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఇబ్బడి ముబ్బడిగా ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో చార్జీలు పెంచడాన్ని వ్య వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఉచిత ఇసుక విధానం అని ప్రచారం చేస్తూ గత ప్రభుత్వం కంటే ఇసుక ప్రస్తుతం అధిగరేట్లకు అమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివల్ల భవన నిర్మాణ కార్మికులకు పనులు తగ్గిపోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. నిత్యవసర వస్తువుల ధరలు గతంలో ఎన్నడూ లేని విధంగా పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన ధరలను దించాలని ప్రజల నుండి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, అప్పుడే ప్రభుత్వాలు దిగివచ్చి ధరలు దించుతాయని తెలిపారు. కేంద్రంలోని పచ్చి బిజెపి మతోన్మాద పార్టీ అధికారంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్లో పూర్తి మెజార్టీ లేని బిజెపికి రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ ఆక్సిజన్ల పని చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల తరపున సిపిఎం నిరంతరం పాలకుల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తన పోరాటాన్ని కొనసాగిస్తుందని చెప్పారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకర్ రావు మాట్లాడుతూ సుదీర్ఘకాలం ముత్యాలరావు సిపిఎం ఉద్యమంలో కలిసి పనిచేశారని గుర్తు చేసుకున్నారు. సిపిఎం రూరల్ కార్యదర్శి దొంత రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ కార్యకర్తలుగా అప్పట్లో ముత్యాలరావును గుర్తించి ఉద్యమంలోకి తీసుకువచ్చిన పరిస్థితులను వివరించారు. మాజీ సర్పంచ్ దొంతి రెడ్డి శ్రీనివాస్ కుమారి మాట్లాడుతూ అటు ప్రజా ఉద్యమంలో, ఇటు ప్రజా ప్రతినిధిగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని గుర్తు చేసుకున్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి మాట్లాడుతూ గత 30 ఏళ్ల నుండి సిపిఎం, వివిధ ప్రజా సం ఘాలలో పని చేశారని కొనియాడారు. కొలనుకొండ మాజీ సర్పంచ్ కాట్రగడ్డ శివరాం కృష్ణయ్య మాట్లాడుతూ ముత్యాలరావు ఎంపీటీసీగా, తాను సర్పంచిగా మండల పరిషత్తులో ప్రజా సమస్యలను లేవనెత్తి వాటి పరిష్కారానికి కృషి చేశామని చెప్పారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షు లు దర్శనపు సామేలు మాట్లాడుతూ ముత్యాలరావుకు శ్రద్ధాంజలి ఘటించారు. సిపిఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లాడుతూ చివరి వరకు కమ్యూనిస్టుగా జీవించటం గొప్పది అన్నారు. ఎర్ర జెండా కింద పనిచేయటం అంటే అనేక ఆటుపోట్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని చెప్పారు. సభలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గాదిసుబ్బారెడ్డి, కొట్టే కరుణాకర్ రావు, రాజధాని డివిజన్ నాయకులు ఎం భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ పులి శ్రీనివాసులుకు అవార్డు అందచేస్తున్న మంత్రి నారాయణ

జాతీయ అవార్డు అందుకున్న జిఎంసి కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వ పిఎం స్వానిధి ద్వారా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 24,197 అప్లికేషన్ లకు గాను బ్యాంక్‌ల ద్వారా 21,594 మంది చిరు వ్యాపారులకు రుణాలు అందించడం ద్వారా దేశంలో తొలి స్థానంలో నిలిచిన గుంటూరు నగరపాలక సంస్థకు మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ అవార్డు, ప్రశంసా పత్రాన్ని నగర కమిషనర్ పులి శ్రీనివాసులుకు అందించారు.

ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో రాయపాటి శ్రీనివాస్ తదితరులు

ఆర్‌విఆర్‌జెసి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ పాల్టెక్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాలకు చెందిన వివిధ విభాగాల విద్యార్థులు 17 మంది రూ.6 లక్షల ప్యాకేజితో ఉద్యోగాలు పొందారని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీ మోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని తెలిపారు. మంగళవారం ఉద్యోగాలు పొందిన విద్యార్థులను కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి. శ్రీనివాసరావు, అధ్యాపకులు అభినందించారు.

చిత్తశుద్ధితో విధులు నిర్వహించండి : ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా పోలీసు కార్యాలయంలో పనిచేసే వారు ఆసక్తితో విధులు నిర్వర్తించాలని, సకాలంలో పనులు పూర్తి చేయాలని జిల్లా ఎస్‌పి సతీష్ కుమార్ కోరారు. జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కార్యాలయ సిబ్బందికి ఆయన మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. పరిపాలన సౌలభ్యం కోసం జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పరిపాలన సిబ్బంది యొక్క పనులు మార్పిడి చేశారు. వివిధ పనుల నిమిత్తం వచ్చే వారిని రోజుల తరబడి తిప్పుకోవద్దని, ప్రభుత్వం నుంచి వారికి రావాల్సిన ఇంక్రిమెంట్లు, పదవీ విరమణ, మరణానంతర ప్రయోజనాలు సకాలంలో అందేలా కృషి చేయాలన్నారు. విధి నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు, సవాళ్లు ఎదురైనా మా దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా పరిష్కరిస్తామన్నారు. అదనపు ఎస్‌పి రమణమూర్తి తదితరలు పాల్గొన్నారు.

వెంకటేశ్వరా ఆయుర్వేద హాస్పిటల్‌లో ధన్వంతరి జయంతి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఇన్నర్ రింగురోడ్డులోని శ్రీవెంకటేశ్వరా ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో మంగళవారం ఆయుర్వేద వైద్య మూలపురుషుడు ధన్వంతరి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కొండా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక యుగంలో కాలంతోపాటు పరిగెడుతూ సరైన ఆహారం, సరైన సమయంలో తీసుకోకపోవటం వల్ల వ్యాధులకు గురవుతున్నారన్నారు. అనేక వ్యాధులకు ఆయుర్వేదంలో మంచి వైద్యం అందుబాటులో ఉందన్నారు. కీళ్లనొప్పులు, సయాటికా, పక్షవాతం, సోరియాసిస్, ఆస్తమా, షుగర్, చర్మ తదితర వ్యాధులు తమ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు.

స్నిగ్ధ ఆయుర్వేద వైద్యశాలలో ...

ప్రజాశక్తి-గుంటూరు

గత 24 సంవత్సరాలుగా ఆయుర్వేద వైద్యంలో ప్రత్యేక సేవలు అందిస్తున్న స్నిగ్ధ ఆయుర్వేద వైద్యశాల పొత్తూరులో మంగళవారం 9వ ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్నిగ్ధ ఆయుర్వేద వైద్యశాల వ్యవస్థాపకులు డాక్టర్ కెఎస్ఆర్ గోపాలన్ మాట్లాడుతూ యువత ఆయుర్వేదం గురించి, మనదేశ వైద్యం గొప్పతనం గురించి అవగాహన పెంచుకోవాలని, అలాగే ఇన్నోవేషన్ ఆలోచనలతో ఆయుర్వేద వైద్యాన్ని విశ్వవ్యాప్తం చెయ్యాలని, అటువంటి వారికి మార్గదర్శకం చేయటానికి స్నిగ్ధ ఆయుర్వేద వైద్యాశాల ముందు ఉంటుందని తెలిపారు. డాక్టర్ చైతన్య మాట్లాడుతూ స్త్రీలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం తద్వారా దేశం ఆరోగ్యవంతం అవుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సుదర్శన్ వేదాంతం, డాక్టర్ మహేశ్వరరెడ్డి, డాక్టర్ భవ్యశ్రీ, డాక్టర్ టీనశర్వాణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ గోపాలన్

108 సిబ్బంది నిరసన

ప్రజాశక్తి - చేబ్రోలు

ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న చేబ్రోలు 108 సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. చాలీ చాలని జీతాలతో సంవత్సరాల తరబడి పనిచేస్తున్నామని, అత్యవసర సేవలు అందిస్తూ ఖాళీ కడుపులతో కష్టం చేయాల్సిన పరిస్థితి అని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. రెగ్యులర్‌గా జీతాలు ఇవ్వడంతో పాటు, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వై శివశంకర్ , జిల్లా ట్రెజరీ బి యెహెూషువ , సిహెచ్ సాంబశివరావు , కె ఉదయ కిరణ్ , వెంకటేష్ పాల్గొన్నారు.

సమ్మె శిబిరంలో ఉన్న క్లాప్ ఆటో డ్రైవర్‌లు

క్లాప్ ఆటో డ్రైవర్ల విజయం

జీతాలు చెల్లించిన కాంట్రాక్టర్ - సమ్మె విరమణ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్లు సమ్మెకు దిగారు. క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె చేశారు. దీంతో కాంట్రాక్టర్ దిగివచ్చి వేతనాలను చెల్లించడం జరిగింది. కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్, కాంట్రాక్టర్ లు సిఐటియ నాయకులతో చర్చలు జరిపారు. ఈ క్రమంలో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని, పెండింగ్లో ఉన్న జీతాలు వేస్తామన్నారు. జీతం పెంచడం గురించి సిఐటియు నాయకులు అడగ్గా కాంట్రాక్టర్,ప్రభుత్వంతో చర్చిస్తున్నామని తెలిపారు. నవంబర్ నెలలో తేల్చి చెప్తామని అన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ అమలు విషయంలో నవంబర్ లో సరిచేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆదివారాలు సెలవు విషయంలో అంగీకరించినట్లు తెలిపారు. ఈ విధంగా చర్చలు ముగిశాయి ఏ విషయం నవంబర్ నెల తేల్చి చెప్పకపోతే డిసెంబర్ నెలలో మళ్లీ ఉద్యమాన్ని ప్రారంభిస్తామని కార్మికుల పక్షాన సిఐటియు నాయకులు అన్నారు. ఈ చర్చల్లో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ చెంగయ్య , సిఐటియు పట్టణ కార్యదర్శి బాలాజీ, రవి, శీను పాల్గొన్నవారిలో ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఆర్‌టిసి రిటైర్డ్ ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గుంటూరు ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణంలో ఎపిఎస్ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం రీజనల్ మేనేజర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్టీసిలో వేలాది మంది ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేసి సంవత్సరాలు గడుస్తున్నా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. 2020 జనవరి తర్వాత ఉద్యోగ విరమణ చేసిన వారికి లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ ఇవ్వాలని, అనేక మందికి గ్రాట్యుట్ ఇవ్వాలని కోరారు. 1996-2014 వరకూ హైయర్ పెన్షన్ కోసం ఆప్షన్ ఇచ్చి, ఎంప్లాయీ జీతాల్లో వసూలు చేసిన డబ్బు వడ్డీతో సహా చెల్లించాలన్నారు. ఉద్యోగ విరమణ చేసి సంవత్సరాలు గడిచినా పిఎఫ్ సెటిల్‌మెంట్ కాలేదని, అలాగే నెలవారీ పెన్షన్ సకాలంలో అందకపోవటం వల్ల రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రిటైర్డ్ ఉద్యోగికి, అతని భార్యకు సూపర్ లగ్జరీ బస్సులలో ఉచితంగా ప్రయాణ సదుపాయం కల్పించాలని కోరారు. మెడికల్ రిటైర్మెంట్, వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న ఉద్యోగులకు ఎడిషన్ మోనిటరి బెన్ఫిట్స్ ఇప్పించాలని, క్యాజువల్ పీరియడ్‌ను కూడా సర్వీసు కాలంలో కలిపి గ్రాట్యుటీ చెల్లింపులు చేయాలన్నారు. తదితర సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.గంగాధరరావు, జిల్లా అధ్యక్షులు పి.శేషగిరిరావు, కార్యదర్శి బి.నాగేశ్వరారవు, ట్రెజరర్ సాంబయ్య, ఉపాధ్యక్షులు వై.ఎల్.స్వామి, రాష్ట్ర ట్రెజరర్ జి.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో పాల్గొన్న రిటైర్డ్ ఉద్యోగులు, నాయకులు

ఎమ్మెల్సీ ఓటు నమోదు శిబిరం ఏర్పాటు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజవర్గంలో ఓటు నమోదు కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ చెప్పారు. సత్తెనపల్లి పట్టణంలోని హోలీ ఫ్యామిలీ పాఠశాలలో విద్యావంతులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యావంతులు, మేధావులు, అర్హులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.



పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - నూజెండ్ల

మండలంలోని ఉప్పలపాడుకు చెందిన దొడ్డ భవాని నరసరావుపేట పట్టణంలోని డిగ్రీ చదువుతున్నారు. తండ్రిని కోల్పోయిన ఆ పేద విద్యార్థిని చదువులు కొనసాగేందుకు టిడిపి నాయకులు నాయకుల ఆర్.వీరాంజనేయరెడ్డి సహకారంతో ఆర్థిక సాయాన్ని వినుకొండలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గంగినేని ఫౌండేషన్ అధినేత గంగినేని రాఘవ మాస్టారు, శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ జి.వి.రమణరావు ద్వారా అందించారు. బి.గోవిందరాజులు, బి.రామారావు, శ్రీను నాయక్, నరసింహారావు పాల్గొన్నారు.

కృష్ణవేణ లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి- మాచర్ల

కంప్యూటర్ విద్యతోనే ఆలోచన విధానంలో మార్పు సాధ్యమవుతుందని ది మాస్టర్ మైండ్స్ స్కూల్స్ చైర్మన్ ఎస్.రాజు అన్నారు. పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. కంప్యూటర్ విద్య వల్ల విద్యార్థుల్లో ఆసక్తి, నాలెడ్జ్ పెరుగుతుందని, విద్యార్థులకు ఉపయోగపడేలా అన్ని సాఫ్ట్వేర్ ప్రోగ్రామ్స్ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వీటిని సద్వినియోగ పరుచుకొని ఉన్నత స్థాయికి చేరుతారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, యాజమాన్యం రామకృష్ణ, శ్రీధర్ గుప్తా, సదాశివ రాజు, హరిష్ చంద్ర, పాఠశాల ఇన్‌ఛార్జులు గౌరీ, నాగజ్యోతి, బాజీ, శ్రీలక్ష్మిరెడ్డి, అంజి నాయక్, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

చిలకలూరిపేట నుండి పంచారామాలకు బస్సులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట : కార్తీక మాసం సందర్భంగా పంచారామ శైవక్షేత్రాలైన సామర్లకోట, ద్రాక్షారామం, పాలకొల్లు, భీమవరం, అమరావతిని సందర్శించడానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు చిలకలూరిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్.రాంబాబు మంగళవారం తెలిపారు. నవంబర్ ఒకటో తేదీ నుంచి చిలకలూరిపేట డిపో నుంచి ప్రతి శనివారం, ఆదివారం రాత్రి10 గంటలకు బస్సులు బయలు దేరుతాయని వెల్లడించారు. చిలకలూరిపేట బస్టాండ్లో బయలుదేరిన బస్సులు సామర్లకోట, ద్రాక్షారామం, పాలకొల్లు, భీమవరం, అమరావతిలోని శైవ క్షేత్రాలను దర్శించుకొని, మరుసటి రోజు రాత్రికి చిలకలూరిపేట చేరుకుంటాయని తెలిపారు. టిక్కెట్లకు ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని, సూపర్ ఎక్స్‌ప్రెస్ రూ.వెయ్యి, సూపర్ లగ్జరీకి రూ.1300 ధర నిర్ణయించినట్లు తెలిపారు. బృందాలుగా వెళ్లేవారికి ప్రత్యేక బస్సులు కేటాయిస్తామన్నారు. ఇతర వివరాల కోసం డిపో మేనేజర్ 9959225427, డిప్యూటీ మేనేజర్ 6303325113, జనరల్ ఏడీసీ 7382893037 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

బీమా కోసం ఎకరాకు రూ.630 చెల్లించండి..

ప్రజాశక్తి - నకరికల్లు

మండలంలోని చల్లగుండ్లలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఐ.మురళి పాల్గొన్నారు. వరి రైతులు ఎకరాకు రూ.630 ప్రీమియం చెల్లించి పంటల బీమాలో నమోదు చేసుకోవాలని చెప్పారు. డిసెంబర్ 31 వరకూ ఈ అవకాశం ఉందన్నారు. నంతరం రైతులకు ఈ-క్రాప్ నమోదు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. పిడుగురాళ్ల సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణదేవరాయ, మండల వ్యవసాయ శాఖాధికారి దేవదాసు, విస్తరణ అధికారి దిలీప్‌కుమార్, కె.సీతారత్నం, విఆర్ఓ లింగయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండలంలోని కందిపాడులో బాధనేటి వెంకటేశ్వర్లు పొలాన్ని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అమలకుమారి మంగళవారం సందర్శించారు. ప్రత్తి 'ఎ' గ్రేడ్ మోడల్‌లో 6 వరుసల పత్తి తరువాత కంది అంతార పంటగా వేసుకోవడం మంచిదన్నారు. దానితో పాటు వివిధ రకాల అంతర పటలు సాలుకు, సాలుకు మధ్యలోపెసర, అలసంద, సజ్జ, గోరుచిక్కుడు వరసలు ఈ విధంగా పలు పంటల వేయడం వలన జీవవైవిధ్యం పెరిగి అధిక దిగుబడి వస్తుందని చెప్పారు. ప్రకతి వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడితో ఆరోగ్యవంతమైన పంటలు పండించొచ్చన్నారు. ఆడిషినల్ డిపిఎం ప్రేమ్‌రాజ్, ఎమ్‌టిఎల్ పవన్ కుమార్, ఎమ్‌టి అనంతలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని గారపాడు, హుస్సేన్ నగరం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోందని నిర్వహించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రత్తి అమ్ముకునే రైతులు రైతు సేవ కేంద్రంలోని గ్రామ వ్యవసాయ /ఉద్యాన సహాయకుల వద్ద ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ఐ.శాంతి సూచించారు. పత్తిలో తేమశాతం 8 నుంచి 12 మధ్య ఉన్నప్పుడు మాత్రమే మిల్లుకు అమ్మకానికి తీసుకువెళ్లాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు అల్లాభక్షు, శ్రీలక్ష్మి, బి.రాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -దాచేపల్లి

మండలంలోని రామాపురంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జి.రమేష్ పాల్గొని పత్తిలో అంతర సాగు పద్ధతులపై రైతులకు శిక్షణిచ్చారు. సాళ్ళ మధ్య దూరం, మొక్కల మధ్య దూరం తగ్గించి వేయటం ద్వారా పొలాల్లో సంప్రదాయ పద్ధతి కంటే ఎక్కువ మొక్కలను పెంచుకోవాలని అన్నారు. వీటి వలన దిగుబడి పెరుగుతుందని చెప్పారు. గులాబి రంగు పురుగు ఆశించడానికి ముందు ఎక్కువ పంటను పొందడంపై వివరించారు. మండల వ్యవసాయ అధికారి పాపకుమారి మాట్లాడుతూ సిపిఐ కేంద్రాల్లో పత్తిని అమ్మాలనకునే రైతులు ముందుగా రైతుసేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. క్వింటాళ్ పత్తికి రూ.7521 లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కెవికె దర్శి, డాక్టర్ టి.వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ కె.భవ్య, ఎం.భువనేశ్వరి, ఎన్‌వి నాయక్, సి.శేఖర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని దొడ్లేరు, అనంతవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. వివిధ పథకాలపై ఎడిఎ హనుమంతరావు వివరించారు. మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ-క్రాప్ నమోదు చేయించుకున్న రైతులకు రైతుసేవా కేంద్రంలో ధ్రువపత్రాలు ఇస్తున్నట్లు తెలిపారు. రబీ సీజన్ నుండి పంటల బీమా పథకం కోసం రైతులు ప్రీమియం చెల్లించాలని సూచించారు. సిసిఐ కేంద్రాల్లో పత్తి అమ్ముకోవాలంటే ముందుగా రైతుసేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. అనంతరం పొలాలను పరిశీలించి వరిలో ఆకు ముడత పురుగు ఉన్నట్లుగా గుర్తించారు. నివారణకు తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించారు. రైతుసేవ కేంద్ర సిబ్బంది కమల, దివ్య పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీలకు 'వాగ్దేవి' విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ఖాజీపాలెంలోని వి.ఆర్.కె.వి.ఆర్ అండ్ యం.కె.ఆర్ కళాశాలలో ఈనెల 22న నిర్వహించిన అండర్-19 అథ్లెటిక్స్ పోటీల్లో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. తమ కాలేజీ నుండి 30 మంది పాల్గొనగా 15 మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. బాలుర విభాగంలో బి.మారుతి 200 మీటర్ల లాంగ్ జంప్‌లో మొదటి స్థానం, జి.వి.వి నాని షాట్‌పుట్‌లో రెండవ స్థానం, వి.లక్ష్మీ నారాయణ 100 మీటర్ల పరుగులో రెండవ స్థానం, కె.ప్రతాప్ ట్రిపుల్ జంప్‌లో మొదటి స్థానం, జావలిన్‌త్రోలో రెండవ స్థానం, బి.చైతన్య హైజంప్‌లో మొదటి స్థానం, లాంగ్ జంప్‌లో రెండవ స్థానం, కె.వి.వి చరణ్ జావలిన్‌త్రోలో మొదటి స్థానం, డిస్క్ త్రోలో మూడవ స్థానం, ఎన్.లోకేంద్ర సాయిశ్రీనాథ్ 400 మీటర్ల పరుగులో రెండవ స్థానం, ఆర్.సాయి శంకర్ 5కె వాక్‌లో మొదటి స్థానం సాధించారని వివరించారు. బాలికల విభాగంలో పి.తిరుపతమ్మ 800 మీటర్ల పరుగులో రెండవ స్థానం, 200 మీటర్ల పరుగులో మూడవ స్థానం, ఎం.వి. ఆశ్వని 800 మీటర్ల పరుగులో మూడవ స్థానం, కె.సౌమ్య 400 మీటర్ల పరుగులో మూడవ స్థానం, పి.కీర్తి డిస్క్ త్రో మూడవ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. కర్నూలులో ఇటీవల జరిగిన పోటీల్లో బి.చైతన్య హైజంప్‌లో మూడవ స్థానం సాధించినట్లు చెప్పారు. వీరిని కళాశాల సెక్రటరీ-కరస్పాడెంట్ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్లు కాట్ల రామ కోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్ర ప్రసాద్, పాశం కృష్ణారావు, పి.వి.అచ్యుతరావు, పీడీ రాయల ఆంజనేయులు అభినందించారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట పురపాలక మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం ఉ దయం 11 గంటలకు కౌన్సిల్ హాలులో ఉంటుందని చైర్మన్ రఫాని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అజెండాలోని 22 అంశాలపై చర్చ ఉంటుందని, సభ్యులంతా హాజరవ్వాలని కోరారు.

నిరాధార ఆరోపణలు తగదు

ప్రజాశక్తి - కారంపూడి

మాచర్ల నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిపై నిరాధారంగా అవినీతి ఆరోపణలను రాస్తున్నారని దళిత నాయకులు కె.పేరయ్య ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకవైపు అభివృద్ధి, మరోవైపు ప్రశాంత వాతావరణంలో మాచర్ల నియోజకవర్గం ఉందన్నారు. ఎమ్మెల్యే పదవి అనేది జూలకంటి కుటుంబానికి కొత్తేమి కాదని, బ్రహ్మారెడ్డి తండ్రి నాగిరెడ్డి, తల్లి దుర్గాంభ గతంలో ఎమ్మెల్యేలుగా గెలిచి ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సేవ చేశారని, అలాంటి రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డిపై అరోపణలు తగదని అన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఎమ్యెల్యే బ్రహ్మారెడ్డిపై నిరాధార వార్తలు రాస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని టిడిపి నాయకుడు జల్లెల కొండలు అన్నారు. విజయపురిసౌత్‌లో ఆయన మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గాన్ని ఎమ్యెల్యే బ్రహ్మారెడ్డి అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని కొందరు ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మండలంలోని లింగంగుంట్లలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షలతో సిసి రహదారులు, డ్రెయిన్ల పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

రాజధానిలో ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని అమరా వతి పరిధిలోని తుళ్లూరు మండలం ఉద్దండ రాయు నిపాలెంలో సి ఆర్‌డిఎ అధికారులు మంగళ వారం ఆక్రమ ణలు తొలగించారు. మాజీ ఎంపి నందిగం సురేష్ ఇంటికి సమీపంలో ఆయన అనుచరులు ల్యాండ్ పూలింగ్ స్థలాలు,భూముల్లో పక్కా ఇళ్లు,పూరి పాకలు అక్రమంగా నిర్మించారు.వాటిలో కొన్నింటిని ఈ నెల 24 వ తేదీన సి ఆర్ డి ఎ,రెవెన్యూ అధికారులు తొలగించారు.పూరి పాకల్లో కొన్నింటిలో వస్తు సామగ్రిని వెలుపలికి తెచ్చుకునేందుకు కొంత సమయం ఇవ్వాలని నిర్మాణదారులు విజ్ఞప్తి చేయడంతో సమ్మతించిన అధికారులు మంగళవారం సాయంత్రం ఆక్రమణలను ప్రొ క్లయినర్ లతో తొలగించారు.రాజధాని గ్రామాల్లోని ల్యాండ్ పూలింగ్ భూముల్లో ఎలాంటి ఆక్రమణలకు పాల్పడినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఆర్‌డిఎ అధికారులు హెచ్చరించారు.కాగా రాజధాని గ్రామాల్లో పంటల సాగుకు అనుమతి లేదని,ఒక వైపు కౌలు తీసుకుంటూ,అనధికారికంగా పంటలు సాగు చెయ్యడం సరికాదని అధికారులు చెబుతున్నారు.అక్రమంగా పంటలు సాగు చేస్తున్న వారి వివరాలు సేకరిస్తున్నామని అంటున్నారు. ఇప్పటికే అక్రమంగా సాగవుతున్న పంట వివరాలను తెలుసుకొని తగు చర్యలు తీసు కున్నామని, ఆక్రమణదారులపై చర్యలు తప్పవని అధికారులు తెలిపారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కంపెనీ ప్రతినిధులు, అధ్వానం ఉన్న నిడమర్రు రోడ్డు

నడవలేకున్నాం.. సత్వర మరమ్మతులు అవసరం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి మండలంలోని చినకాకాని గ్రామ పరిధిలోని జాతీయ రహదారి నుండి నిడమర్రు గ్రామం వైపు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు అధ్వానంగా తయారయింది. దీనివలన ఆ ప్రాంతంలో ఉన్న కంపెనీలో పనిచేసే వాహనాలు వెళ్లేందుకు ఇబ్బం దులకు గురవుతున్నట్లుగా నారాయణ, అనిమిరెడ్డి, మురళి, బాబు, సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు మంగళవారం సాయంత్రం మంగళగిరి పెన్షనర్స్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. అనేక సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో 13 కంపెనీలు పెట్టి ఉంటున్నామని తెలిపారు. 600 మంది కార్మికులు, పొలాల్లో పనిచేసే కూలీలు, రైతులు నిత్యం ఈ కంపెనీల్లో పని చేస్తూ వెళుతూ ఉంటారని చెప్పారు. జాతీయ రహదారికి పడమర వైపు చిన్న కాకాని నుండి గుండు గొలుసు వరకు జాతీయ రహదారి నిర్మాణం జరుగుతుంది. ఈ నిర్మాణ పనుల రోడ్డంతా అధ్వానంగా ఉండి గోతులు మాయంగా మారిపోయిందని వాపోయారు. హాయ్ ల్యాండ్ రోడ్డు మార్గంలో వెళ్లేందుకు కూడా వీలు పడటం లేదని తెలిపారు. హాయ్ ల్యాండ్ వారు ప్రైవేటు సిబ్బందిని పెట్టి వాహనాలను రానివ్వడం లేదని తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులు కలగజేసు కొని రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ ఓటు దరఖాస్తుదారులు ఆన్‌లైన్‌లో వివరాలు సక్రమంగా నమోదు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్న ఓటర్లు నిర్దేశిత డాక్యుమెంట్స్ అప్‌లోడ్ చేయాలని, లేకుంటే క్షేత్ర స్థాయి పరిశీలనలో దరఖాస్తుదారుని చిరునామా వివరాలు సక్రమంగా లేనందున బిఎల్‌ఓలు దరఖాస్తుని తిరస్కరించే అవకాశం ఉందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రాడ్యుయేట్ ఓటు కోసం అర్హత కల్గిన వారు ఆన్‌లైన్‌లో ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసే సమయంలో తమ చదువు, చిరునామా, ఫోన్‌నంబర్ తదితర వివరాలు సమగ్రంగా నమోదు చేయట్లేదని గుర్తించామన్నారు. ఆన్‌లైన్ ఓట్ల పరిశీలనకు బిఎల్‌ఓలు వస్తారని, వారికి అందిన దరఖాస్తులో సమగ్రంగా వివరాలు లేకుంటే సదరు దరఖాస్తు తిరస్కరించే అవకాశం ఉందన్నారు. కావున అన్ని వివరాలు సక్రమంగా నమోదు చేయాలన్నారు. జిఎంసి ప్రధాన కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎన్నికలకు సంబంధించిన ఓటు దరఖాస్తులు ఇవ్వడం, తీసుకోవడానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జడ్‌పిహెచ్ విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఈనెల 27వ తేదీ ఆదివారం గుంటూరు హిందూ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాత పరీక్ష మరియు క్విజ్ పోటీల్లో తాడేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన ముగ్గురు విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. హర్షిని (పదవ తరగతి), అఖిల (9వ తరగతి), మణికంఠ (ఎనిమిదో తరగతి) విద్యార్థులు పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచిన సందర్భంగా సోమవారం పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు భీమిరెడ్డి వీరిని అభినందించారు. జిల్లాలో 40 టీములు పాల్గొన్న ఈ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినందుకు అభినందనలు తెలిపారు.

విట్‌లో ముగిసిన అంతర్జాతీయ ఎఐ సదస్సు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలోని విఐటి విశ్వవిద్యాలయంలో మూడు రోజులుగా జరుగుతున్న నాల్గవ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ సిగ్నల్ ప్రాసెసింగ్ అంతర్జాతీయ సదస్సు మంగళవారంతో ముగిసింది. ఈ సదస్సును ఐ ఈ ఈ ఈ గుంటూరు సబ్ సెక్షన్, హైదరాబాద్ సెక్షన్ సహ కారంతో నిర్వహించారు.ముఖ్య అతిథి, ఐఐటి భువనేశ్వర్ డైరెక్టర్ కోల్‌కతాలో ప్రొఫెసర్ డాక్టర్ ఆశిష్ ఘోష్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సిగ్నల్ ప్రాసెసింగ్‌లో తాజా పరిణామాలపై దృష్టి సారించటానికి విద్య, పరిశ్రమలకు చెందిన నిపుణులకు ఈ సదస్సు ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. జపాన్ టోహూకు ఇనిస్టిట్యూట్‌కు చెందిన కియోవోయ్ యువాన్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్,సిగ్నల్ ప్రాసెసింగ్‌లో

పరిశోధనను అభివృద్ధి చేయడంలో సహకారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. డాక్టర్ ఈదర శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు విఐటి, ఐఈఈఈ గుంటూరు సెక్షన్ మధ్య అనుబంధాన్ని అందరితో పంచుకున్నారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ ఉమాకాంత్ నందా మాట్లాడుతు విజయవంతం చేయడంలో భాగస్వాములైన నిర్వాహకులందరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విట్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్‌లు, డీన్‌లు పాల్గొన్నారు.

లాటరీ తీస్తున్న సబ్ కలెక్టర్, తహశీల్దార్

బాణసంచా విక్రయాలకు దుకాణాలు కేటాయింపు

ప్రజాశక్తి - తెనాలి

31న దీపావళి సందర్భంగా బాణసంచా విక్రేతలకు అధికారికంగా దుకాణాలను కేటాయించారు. సబ్ కలెక్టర్ సంజన సింహ, తహసిల్దార్ కేవీ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో దుకాణాల కేటాయింపునకు వియస్సార్ కళాశాల, జెయంజె కళాశాల ప్రాంగణాలను పరిశీలించిన సంగతి తెలిసిందే. చివరికి వియస్సార్ కళాశాల ప్రాంగణాన్ని ఎంపిక చేసి, లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి 50 షాపులను కేటాయించారు. దీనికి సంబంధించి సబ్ కలెక్టర్ కార్యాల యంలో మంగళవారం వ్యాపారస్తుల సమక్షంలో సబ్ కలెక్టర్ లాటరీ తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాద రహితంగా దీపావళి వేడుకలను ప్రజలు జరుపుకోవాలన్నారు. షాపుల నిర్వాహకులు నిబంధనలు కచ్చితంగా పాటించాల న్నారు. తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ మాట్లాడుతూ అనధికార విక్రయాలను సహించేది లేదన్నారు. షాపుల వద్ద అగ్ని ప్రమా దాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

సమైక్యతే సమతకు సోపానం

ఎపి హైకోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ మన్నవ శ్రావణ కుమార్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఆసేతు హిమాచల పర్యంతం ఈ భూభాగంలో వున్న ప్రజలంతా జాతి, మత, కుల, లింగ భాషా, ప్రాంత భేదాలు లేకుండా మనమంతా భారతీ యులం అనే భావనతో జీవించా లని రాష్ట్ర హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మన్నవ శ్రావణ్ కుమార్ అన్నారు. అప్పుడే భారతదేశం వికసిత భారత్ దిశగా సులభంగా అడుగులు వేయగలుగు తుందన్నారు. హైకోర్టులో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా (సి.బి.ఐ.) పనిచేస్తున్న మన్నన శ్రావణ్ కుమార్. ఉక్కు మనిషి, సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా మంగళవారం కె.ఎల్.యూనివర్సిటీ బి.ఏ.(ఐ.ఏ.ఎస్) విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏకతా దివస్ అనే ఉత్స వాలలో పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. దేశ భవిష్యత్తులో యువతదే ప్రధానమైన పాత్ర అన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్రీయ ఏకతా దివస్ ప్రాధాన్యాన్ని వివరించే ప్లకార్డులను ప్రదర్శిస్తూ చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధ సారధివర్మ, డాక్టర్ ఎం కిషోర్‌బాబు,డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు జిల్లా జట్లు ఎంపిక

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : స్థానిక జెఎంజె కళాశాలలో మంగళవారం అండర్ 19 జిల్లా బాలబాలికల వాలీబాల్ టీం ఎంపికలు నిర్వహించారు. జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు నవంబరు 09, 10, 11 న విజయ వాడ, కేబి సిద్దార్థ కళాశాలలో జరగబోయే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారని తెనాలి జెఎంజె కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షైనీ తెలిపారు. జిల్లా కార్యదర్శి జి నరసింహారావు, సహాయ కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అరుణ సుజాత, కె.పి ఖాశిం, రవీందర్, సిహెచ్ రంజిత్ ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు.

ఎంపికైన జట్లు వివరాలు ఇలా ఉన్నాయి

బాలుర జట్టు: పి అమన్ ఖాన్, ఎస్ అన్వేష్, ఆర్ అనిల్, పి కిరణ్ బాబు (విజ్ఞాన్ కాలేజ్, వడ్లమూడి), డి అనిల్, టి నరసింహ (వాగ్దేవి జూనియర్ కాలేజీ, నరసరావుపేట), ఎన్ ‍ నుష్(సికె జూనియర్ కాలేజి, మంగళగిరి), కె నాగూర్ షరీఫ్(ఎపిఆర్జెసి ఉర్దూ, గుంటూరు), కె రాకేష్ (టిజెపిఎస్, గుంటూరు), కె శివ గోపి(శ్రీ చైతన్య, గుంటూరు), ఎమ్మార్ విజయ్ దీపక్(శ్రీ చైతన్య, బాపట్ల), కె కార్తీక్(అంబేద్కర్ కళాశాల, తెనాలి), స్టాండ్ బైస్: ఎం రూపస్(శ్రీ చైతన్య, గుంటూరు), బి దానియేలు జీవ జయన్(జిజెసి, దుర్గి), ఎన్ వినోద్ కుమార్(వాగ్దేవి, నరసరావుపేట)

బాలికల జట్టు: వై చంద్రిక, సిహెచ్ దుర్గాప్రసన్న, సి మాధవి, వి ఇందు(జెఎంజె కళాశాల, తెనాలి), ఎస్కె రేష్మ(ప్రగతి కాలేజీ, సత్తెనపల్లి), ఎ హర్షిత (ఎస్ఆర్ కాలేజీ, గుంటూరు), బిఎన్ శ్రావ్య(జి జెసి, గుంటూరు), వై లావణ్య (వైష్ణవి జూనియర్ కాలేజీ, తెనాలి), ఎం శ్రీలక్ష్మి(వాగ్దేవి జూనియర్ కళాశాల, నరసరావుపేట), సిహెచ్ ధన్య శ్రీ(శ్రీ చైతన్య కాలేజీ, బాపట్ల), కె వల్లి (శ్రీ అంబేద్కర్ గురుకులం), పి తన్వి(జిఆర్సిఆర్కె, జడ్పీహెచ్ఎస్ పెదకూరపాడు) స్టాండ్ బైస్: టి అశ్విత (వాగ్దేవి జూనియర్ కాలేజీ, నరసరా వుపేట), సిహెచ్ దీప్తి, పి అనూష(అంబేద్కర్ గురుకులం)

ముందస్తు అనుమతులు తప్పనిసరి : ఎస్ఐ

ప్రజాశక్తి - పెదనందిపాడు

ఎస్ఐ మధుపవన్

మండలంలో ఎవరైనా బాణసంచా విక్రయించాల నుకుంటే వారు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని ఎస్ఐ అద్దంకి మధు పవన్ అన్నారు. అంతే కాకుండా వారు తాము విక్రయించే షాపులను నివాస ప్రాంతానికి దూరంగా మరియు బహిరంగ ప్రాంతాల్లో పెట్టుకోవాలని తెలిపారు. బాణసంచా విక్రయించే షాపు వద్ద తప్పనిసరిగా అగ్నిమాపక పనిముట్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలందరూ బాణాసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అనుమతి లేని నిర్మాణాలకు అపరాధ రుసుం

ప్రజాశక్తి - తెనాలి

అనుమతి లేని నిర్మాణాలకు అపరాధ రుసుం వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న ఆదేశించారు. పట్టణంలో భవనాలు, అపార్ట్మెంట్లకు అనుమతులు లేకుండా అదనపు నిర్మాణాలు చేపట్టినట్లు ఆయన గుర్తించారు. పలు భవనాలను గుర్తించిన కమిషనర్ వాటి అనుమతులు, క్రమబద్ధీకరణకు సంబంధించి నూరు శాతం అపరాదరుసం వసూలు చేయాలని నిర్ణయించారు. ఆమేరకు మున్సిపల్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.

టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభ మైంది. పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు సభ్యత కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. వందతో టిడిపి సభ్యత్వం తీసుకుంటే వారికి రూ.ఐదు లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించబడుతుందని చెప్పారు.

రెవెన్యూ గ్రామ సభల్లో భూ సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-పెదనందిపాడు

భూ రీ సర్వేలో రైతులకి ఎదురైన భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని మండల డిప్యూటీ తహసీల్దార్ షేక్ కరీముల్లా అన్నారు. మండల పరిధిలోని గొరుజవోలు గుంటపాలెం రెవెన్యూ గ్రామసభ ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రీ సర్వే సమస్యలపై రైతుల నుండి అర్జీలు స్వీకరించారు. 20 మంది రైతులు సమస్యలపై అర్జీలు ఇచ్చారు. విస్తీర్ణం కొలతలలో తేడాలు ఉన్నట్లుగా రైతులు చెప్పారు.

పేదలకు మరింత చేరువలో పెద్దాసుపత్రి

జిజిహెచ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రమణ యశస్వి

ప్రజాశక్తి -గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్‌గా అర్థోపేడిక్ ప్రొఫెసర్ డాక్టర్ రమణ యశస్వి మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆస్పత్రిలో పేదలకు వైద్య సేవలు మరింత సులభతరం చేసేందుకు చర్యలు తీసుకుం టామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన విధానం అమలు చేస్తామని ఏ వార్డులో ఏ వైద్యులు ఉంటారో, ఏ వార్డులో ఎవరికి చికిత్సలు అందిస్తారో తదితర వివరాలతో ప్రజలకు అర్థం అయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి ఖ్యాతిని పెంచుతామన్నారు. నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. తనకు సూపరింటెండెంట్‌గా అవకాశం కల్పించిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, గుంటూరు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

దూర విద్యలో ఎంబిఎ, ఎంసిఎకు యుజిసి అనుమతి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 2024-25 విద్యా సంవత్సరానికి దూర విద్యా విధానంలో మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ), మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసీఏ) ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు దూర విద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ మేరకు యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యుజిసి), డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో (డెబ్) నుండి నూతనంగా అనుమతి లభించినట్లు చెప్పారు. ఏపీ ఐసెట్-2024 లేదా ఏ ఎన్ యు, సి డి ఈ నిర్వహించే టెస్ట్ లో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ కోర్సులలో ప్రవేశం పొందవచ్చు అన్నారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల వ్యవధి రెండేళ్లు ఉంటుందని, మొత్తం నాలుగు సెమిస్టర్లు ఉంటాయని చెప్పారు. ఈ కోర్సుల్లో ప్రవేశాలకు త్వరలో నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. నవంబర్ 15 వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని ఆచార్య వెంకటేశ్వర్లు వివరించారు. ఈ సందర్భంగా డెబ్‌కు వర్సిటీ ఉపకులపతి ఆచార్య కే. గంగాధర రావు, రెక్టార్ ఆచార్య కె.రత్న షీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, దూర విద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంలో ఫైనాన్స్ ఆఫీసర్ వెంకటేశ్వర రావు, దూరవిద్యా కేంద్రం సూపరింటెండెంట్ నేలపాటి నాగేశ్వరరావు, వై. రాధాకృష్ణ, అకడమిక్ కౌన్సిలర్ డాక్టర్ వి. వినోద్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ అధ్యాపకుడికి పిహెచ్‌డి

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకులు కొమ్మోజు లోవరాజుకు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. లోవరాజు ' ఇంప్లిమెంటేషన్ ఆఫ్ యాన్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ బేస్డ్ క్లౌడ్ ఎనేబుల్డ్ సర్వీస్ ఫర్ స్మార్ట్ అగ్రికల్చర్ మోనిటరింగ్ అండ్ డెసిషన్ మేకింగ్ సిస్టమ్' అనే అంశంపై పరిశోధన చేశారని, ఈసీఈ డిపార్ట్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్, అసోసియట్ డీన్ డాక్టర్ వి.విజయరాఘవన్ గైడ్‌గా వ్యవహరించారన్నారు.

లోవరాజుకు పిహెచ్‌డి పట్టా అందజేస్తున్న వీసీ

మాట్లాడుతున్న డాక్టర్ విజయ

పక్షవాతంపై లలితా హాస్పిటల్‌లో అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ పక్షవాత దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక లలితా హాస్పిటల్ ప్రాంగణంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉమా శంకర్ అధ్యక్షతన పక్షవాతంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యూరో సైన్సెస్ హెచ్‌ఒడి, ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ విజయ మాట్లాడుతూ పిపిటి ప్రెజెంటేషన్ ద్వారా పక్షవాతం అంటే ఏమిటి , పక్షవాత నివారణ మార్గాలు , పక్షవాత లక్షణాలు , పక్షవాత చికిత్సలు, తదితర అంశాలను విపులంగా వివరించారు. ప్రపంచంలో ప్రతి నలుగురిలో ఒకరికి వారి జీవితకాలంలో పక్షవాతం వస్తుందన్నారు. మన దేశంలో ప్రతి 30 సెకండ్లకు ఒకరకి పక్షవాతం వస్తుందని, ఇందులో 4వ వంతు మంది 50 ఏళ్లలోపు వారేనన్నారు. పక్షవాతం నివారణకు ప్రతి రోజూ 30 నిముషాలపాటు వ్యాయామం చేయాలని, బిపి, షుగర్ నియంత్రణలో ఉండాలన్నారు. మద్యపానం, ధూమపానంకు దూరంగా ఉండాలన్నారు. రక్తంలో కొవ్వును తగ్గించుకోవాలని, ఒత్తిడిని తగ్గించుకోవాలన్నారు. సమతుల్యత కోల్పోవటం, చూపు మందగించటం, మూతి వంకర పోవడం, ఒక వైపు చేయి కాలు చచ్చు బడటం, మాటముద్దగా రావటం వంటి లక్షణాలు ఉంటే వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లి చికిత్స అందించాలన్నారు. వైద్యుల సలహా మేరకు మందులు వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యూరాలజిస్ట్ డాక్టర్ ఉషాకిరణ్, డాక్టర్ రామచంద్ర, డాక్టర్ కిరీటి, డాక్టర్ సంతోష్, డాక్టర్ అజయ్ వివిధ అంశాలపై ప్రసంగించారు.

అర్హులందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్

మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

అర్హులైన ప్రతి లబ్దిదారునికీ ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ అన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల అమలుపై జేసీ మంగళవారం కలెక్టరేట్‌లో ఆయిల్ కంపెనీలు, గ్యాస్ ఏజెన్సీలు ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుదారులందరికీ దీపం-2 పేరుతో సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించబోతోందని, ఈ పథకం నవంబర్ 1న లాంఛనంగా సిఎం చేతుల మీదుగా ప్రారంభం అవుతుందన్నారు. పథకం ఉద్దేశాన్ని అర్థంచేసుకుని గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మొదటి సిలిండర్ బుకింగ్ కోసం ఎక్కువ రద్దీ ఉండవచ్చని, దీనిని దృష్టిలో పెట్టుకుని భారీ క్యూలైన్‌లలో వినియోగదారులు వేచిచూడకుండా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.వినియోగదారులు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ బుకింగ్ కోసం ఎటువంటి దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని, యాక్టివ్‌గా ఉన్న గ్యాస్‌కనెక్షన్, ఆధార్ కార్డు తప్పనిసరి అని తెలిపారు. మొదటి సిలిండర్ బుకింగ్ కోసం అక్టోబర్ 29 నుండి 2025మార్చి 31 వరకూ గడువు ఉన్నందున, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వినియోగదారులు వారి గ్యాస్ కనెక్షన్ కోసం సెల్ఫ్ బుకింగ్ చేసుకోవడం మంచిదన్నారు. ఇంతకు ముందులాగా ఐవిఆర్ఎస్ / మిస్ డ్ కాల్/ వాట్సాప్/ ఆన్‌లైన్ వెబ్సైటు/ గూగుల్ లేదా ఫోన్ పే / అమెజాన్ యాప్ ద్వారా ఎలా బుక్ చేసినా అర్హత ఉంటే, తప్పకుండా సబ్సిడీ డబ్బు వినియోగదారుడి ఖాతాల్లో జమ అవుతుందన్నారు. వినియోగదారుడు గ్యాస్ బుక్ చేసుకున్న తరువాత ఈ పథకానికి అర్హుడైతే, వారి రిజిస్టర్డ్ ఫోన్ నెంబర్‌కి రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక మెసేజ్ వస్తుందని, బుక్ చేసిన సిలిండర్ డెలివరీ అయినప్పుడు ఎప్పటిలాగానే మీరు గ్యాస్ బిల్లులో చూపిన డబ్బు చెల్లించాలని, సిలిండర్ డెలివరీ జరిగిన 48 గంటల్లోగా సబ్సిడీ మొత్తం లబ్దిదారుని ఖాతాలో జమ అవుతుందన్నారు. ఒకవేళ అర్హులైన వినియోగదారులకి ఈ పథకం ద్వారా లబ్ది చేకూరకపోతే, దగ్గరలోని గ్రామ/ వార్డు సచివాలయంలోగానీ, పౌరసరఫరాల శాఖ కార్యాలయంలోగానీ, రాష్ట్ర వినియోగదారుల సేవాకేంద్రం 1967కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చును. గ్యాస్ కనెక్షన్‌కి లింక్ అయి ఉన్న బ్యాంకు ఎకౌంటు యాక్టివ్‌గా ఉండేలా చూసుకోవాలని, ఒకవేళ లేకపోతే, బ్యాంకుకి వెళ్లి తాజాగా ఈకేవైసీ చేయించుకోవాలని, అలాగే ప్రతి గ్యాస్ వినియోగదారుడు తమ గ్యాస్ ఏజెన్సీ వద్ద తప్పక ఈకేవైసి చేయించుకోవాలన్నారు. పై విషయాలపై ఏజెన్సీల డెలివరీ బాయ్స్ ద్వారా వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు.

లక్షణాలను ముందే గుర్తించాలి

జిజిహెచ్ సూపరింటెండెంట్ రమణ యశస్వీ

మాట్లాడుతున్న డాక్టర్ యు అరుణకుమారి, వేదికపైన డాక్టర్ రమణ యశస్వి తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పక్షవాతం రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలు తగిన అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ రమణ యశస్వీ కోరారు. ప్రభుత్వ ఆస్పత్రిలో న్యూరో విభాగం అధిపతి డాక్టర్ యు. అరుణ కుమారి ఆధ్వర్యంలో మంగళశారం వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా ప్రత్యేకంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రమణ మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ గురించి అవగాహన కల్పించాలని కోరారు. ఇటువంటి కార్యక్రమాలను న్యూరాలజీ విభాగం మరిన్ని చేయాలన్నారు. డాక్టర్ అరుణ మాట్లాడుతూ పక్షవాతం వ్యాధి లక్షణాలను ఎలా గుర్తించాలనే అనే అంశంపై అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపాఉరు. పక్షవాతం లక్షణాలు వచ్చిన వెంటనే నాలుగున్నర గంటల వ్యవధిలో డాక్టర్ వద్దకు వస్తే త్రోంబోలిసిస్ ద్వారా వ్యాధి తీవ్రతను వెంటనే తగ్గించవచ్చునని తెలియజేశారు. న్యూరో సర్జరీ అధిపతి డాక్టర్ సత్యనారాయణమూర్తి, డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ పక్షవాతం చికిత్సలో సర్జరీ యొక్క ప్రాధాన్యతను వివరించారు. డాక్టర్ గరికపాటి బిందుమాధవి, డాక్టర్ భార్గవి మాట్లాడుతూ ప్రతి రోజు వ్యాయామం, ఆరోగ్యకరమైన నియామవళి, బిపి.షుగర్ అదుపులో ఉంచడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండటం ద్వారా ఈ వ్యాధికి దూరంగా ఉండవచ్చునని తెలిపారు.

జాగ్రత్తలతో నిరోధించవచ్చు..

డాక్టర్ ఎన్. శరత్ చంద్రకుమార్, న్యూరాలజిస్ట్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ప్రపంచవ్యాప్తంగా ప్రతి నలుగురులో ఒకరు పక్షవాతం బారిన పడుతున్నారని, ముందు జాగ్రత్తల ద్వారా చాలామందిని ఈ పక్షవాతంబారి నుండి రక్షించవచ్చునని న్యూరాలజిస్ట్ డాక్టర్ ఎన్. శరత్ చంద్ర కుమార్ అన్నారు. మంగళవారం ఉదయం "ప్రపంచ పక్షవాత నిరోధక దినం" సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా "పక్షవాతం- రకాలు- కారణాలు - లక్షణాలు, చికిత్స పద్ధతులు "అనే అంశంపై నిర్వహించిన శాస్త్రీయ అవగాహన సభలో డాక్టర్ శరత్ చంద్ర కుమార్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు . సమావేశానికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి. ధనుంజయ రెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ శరత్ చంద్ర కుమార్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ దేశంలో ఆరోగ్య పరిరక్షణలో అవగాహన లోపం వల్లఎంతోమంది పక్షవాతం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవన విధానంలో చోటు చేసుకున్న మార్పులు, ధూమపానం, మద్యపానం గుట్కా వంటి చెడు అలవాట్లు, అధిక బిపి, షుగర్లు, వత్తిపరమైన, సమాజపరమైన మానసిక ఒత్తిడి ,ఆందోళనలు పక్షవాతమునకు దారితీస్తున్నాయన్నారు. ముఖ్యంగా పక్షవాతంలో రెండు రకాలు ఉంటాయని... మెదడులోని రక్తనాళాలలో రక్తం గడ్డకడితే వచ్చే పక్షవాతంను ఇస్కీమిక్ స్ట్రోక్ అంటారని ,మెదడులోని రక్తనాళాలు చిట్లితే వచ్చే పక్షవాతమును హేమరేజిక్ స్ట్రోక్ అంటారని అన్నారు. పక్షవాతం బారిన పడిన వెంటనే వైద్యుని సంప్రదిస్తే చికిత్స ద్వారా ...చాలావరకు సాధారణ ఆరోగ్య స్థితికి తేవచ్చునని ,నిర్లక్ష్యం చేస్తే చికిత్స సంపూర్ణ ఫలితాలను ఇవ్వలేదన్నారు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ టి.సేవకుమార్ , ఎస్. హెచ్. ఓ. మేనేజర్ పి .నిర్మల రాణి, ఫిజియో థెరపిస్ట్ డాక్టర్ మహమ్మద్ ఇమ్రాన్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న డాక్టర్ శరత్‌కుమార్

ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్‌లో పక్షవాతంపై అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ పిలుపు మేరకు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్‌లో మంగళవారం పక్షవాతంపై అవగాహన కల్పించారు. సీనియర్ న్యూరాలజిస్ట్ మేజర్ జనరల్ రిటైర్డ్ డాక్టర్ కుమార వేలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి నలుగురిలో ఒకరు వారి జీవితకాలంలో స్ట్రోక్ బారిన పడుతున్నారన్నారు. రెండో అతి పెద్ద మృత్యు కారకమైన స్ట్రోక్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించటానికి వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ 'బి గ్రేటర్ దేన్ స్ట్రోక్' అనే నినాదంతో ముందుకు వెళుతుందన్నారు. పక్షవాతం రెండు రకాలుగా ఉంటుందని మెదడు రక్తనాళాల్లో గడ్డలు ఏర్పడటం వల్ల సంభించేది ఇష్కిమిక్ స్ట్రోక్ అని అంటారని, ఇది 85 శాతం మందికి వస్తుందన్నారు. మిగిలిన 15 శాత మందికి రక్తనాళాలు చిట్లడం వల్ల హేమరేజిక్ స్ట్రోక్ వస్తుందన్నారు. పక్షవాతం వచ్చిన నాలుగు గంటల్లోగా హాస్పిటల్‌కు తీసుకురావాలన్నారు. అనంతరం 70 సంవత్సరములు నిండిన, నిరంతరం వ్యాయామం, సరైన ఆహారం తీసుకోవడం ద్వారా ఎటువంటి వ్యాధులకూ లోను కాని ఐదుగురు సీనియర్ సిటిజన్స్‌ను సత్కరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.మమత రాయపాటి, బిజినెస్ హెడ్ డాక్టర్.కార్తీక్ చౌదరి, న్యూరాలజిస్ట్ డాక్టం దీప్తి పాల్గొన్నారు.

సత్కారం అందుకున్న సీనియర్ సిటిజన్లతో వైద్యులు